నవతెలంగాణ

1

మహబూబ్‌నగర్

సోమవారం | ఫిబ్రవరి 3, 2025 | www.navatelangana.com

దివిటిపల్లిలో కార్డన్ ,సెర్చ్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

జిల్లా ఎస్పీ డి జానకి ఆదేశాల మేరకు, మహబూబ్ నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కనెక్టింగ్ లో భాగంగా ఆదివారం ఉదయం ఉదయం 06:00 గంటలకు దివిటిపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో విస్తృతంగా కార్డన్ మరియు సెర్చ్ ఆపరేషన్ ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు.అదనపు ఎస్పీ శ్రీ రాములు గారు పర్యవేక్షణలో డీఎస్పీ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో, తనిఖీల్లో సరైన పత్రాలు లేని 35 మోటర్ బైకులు, 9 ఆటో రిక్షాలు, 2కార్లు అనుమానాస్పదంగా ఉండడంతో,అవసరమైన ధృవీకరణ కోసం పోలీసులు స్టేషనుకు తీసుకువచ్చారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ రాములు మాట్లాడుతూ, ప్రజల భద్రత మా మొదటి ప్రాధాన్యత. కార్డన్,సెర్చ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను, అక్రమ కార్యకలాపాలను గుర్తించేందుకు ఈ చర్యలు చేపడుతున్నాం.ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు,వాహనాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి" అని తెలిపారు. మహబూబ్ నగర్ పోలీసులు ప్రజల రక్షణకు కట్టుబడి ఉన్నారు. శాంతి భద్రతలను కాపాడేందుకు ఇటువంటి తనిఖీలు తరచుగా జరుగుతుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రమణా రెడ్డి, మహబూబ్ నగర్ రూరల్ సీఐ గాంధీ, ఎస్ఐ విజయ్ ,ఇతర పోలీస్ సిబ్బంది ,తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు,వెయి గొంతులకు కదం తొక్కండి



నవతెలంగాణ-మహమ్మదాబాద్

ఎస్సీ రిజర్వేషన్లను ఏబీసీడీలుగా వర్గీకరించాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయాలని కోరుతూ ఫిబ్రవరి 7న తలపెట్టిన లక్ష డప్పులు వెయి గొంతుల కార్యక్రమాన్ని కదం తొక్కాలని రాష్ట్ర నాయకులు డాక్టర్ ఈ రాములు పేర్కొన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని లక్ష , డప్పులు,వెయి గొంతుల కార్యక్రమ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చేపట్టిన కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున మాదిగలు,ఉపకులాలు,డప్పు కళాకారులు ప్రతిఇంటి నుండి ప్రతి ఒక్కరూ తరలి రావాలని సూచించారు.ఎస్సీవర్గీకరణ వ్యతిరేకులకు బుద్ధి చెప్పే విధంగా మాదిగలంతా ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో తలపెట్టిన సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య,మాజీ సర్పంచ్ రాజేశ్వర్,అంబేద్కర్ అవార్డు గ్రహీత ఈ పవన్ కుమార్,దానకారి సురేష్,వేణుగౌడ్,జెట్టి నరసింహులు,రహీం,జునేద్, తిరుమలేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

హలో మాదిగ ఛలో హైదరాబాదు



నవతెలంగాణ-నవాబ్‌పేట

ఈనెల ఏడో తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డప్పులు వెయ్యి గొంతుకల మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు శాంతయ్య అన్నారు. నవాబుపేట మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమార్పీఎస్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి నిర్మాణం కోసం జాతి ఆశయాల కోసం మందకృష్ణ మాదిగ తలపెట్టిన లక్ష డబ్బులు వెయ్యి గొంతు గల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కొనియాడారు.కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు శాంతయ్య, మాదిగ బక్క బాలయ్య ,మాదిగ కోస్గి శంకర్‌మాదిగ, సీనియర్ దళిత నాయకులు చింతకింది ఆనంద్ మాదిగ, అమ్మాపూర్ ఎంపీటీసీ నరసింహులు, మాజీ ఎంపీపీ శీనయ మాదిగ, కాకరజాల మాజీ సర్పంచ్ పరశురాం మాదిగ ,మాజీ సర్పంచ్ ఉషన్న, మాదిగ దయ పంతులపల్లి కోస్గి కుమార్ మాదిగ, దాయ పంతులపల్లి కొల్లూరు శ్రీను మాదిగ, సిద్ధోటం బాలరాజు మాదిగ ,ఎన్మనగండ్ల బాలయ్య మాదిగ,శేఖర్ మాదిగ కూచూర్ శేఖర్ మాదిగ ,నవాబుపేట మల్లెపాగ నరసింహులు మాదిగ, కొమ్ము రామస్వామి మాదిగ, దేపల్లి దామోదర్ మాదిగ బాలకృష్ణ మాదిగ ,కారుకొండ బాల్ చెన్నయ్య మాదిగ, కొండాపూర్ మాదాస్ ,కృష్ణయ్య మాదిగ, కాకరజాల విజయ్ కుమార్ మాదిగ, జయరాం మాదిగ ,తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుదాం

- బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా

మిడ్జిల్ మండల కన్వీనర్ మంద భీమ్ రాజ్

నవ తెలంగాణ-మిడ్జిల్



ప్రతి సంవత్సరం మాజీ మంత్రివర్యులు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ చర్లకోల లక్ష్మారెడ్డి పుట్టినరోజు సందర్భంగా లక్ష్మన్న అభిమానులు బీఆర్ఎస్ కార్యకర్తలు జడ్చర్ల పట్టణంలో కల్వకుర్తి రోడ్డు ప్రేమ రంగా గార్డెన్ లో సోమవారం నిర్వహిస్తున్న మెగా రక్తదాన శిబిరంలో నిర్వహిస్తామని తెలిపారు. పెద్ద ఎత్తున రక్తదానం చేసేందుకు పార్టీ కార్యకర్తలు, ముందుకు రావా లని బీఆర్ఎస్ పార్టీ మిడ్జిల్ మండల సోషల్ మీడియా మండల కన్వీనర్ మంద భీమ్ రాజ్ కోరారు. ఆదివారం మండల కేంద్రంలో నవతెలంగాణ తో మాట్లా డుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఎందరో రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రమా దానికి గురైన వారికి సరైన సమయం రక్తం దొరకక ఎందరో మరణి స్తున్నారని తెలిపారు.రక్తదానం చేసి ప్రాణపాయ పరిస్థితులు ఉన్నవారి ప్రాణాలు కాపాడేందుకు లక్ష్మన్న సైన్యం ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేసి కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

- బీఆర్ఎస్ యువత అధ్యక్షుడు మెండె శ్రీనివాస్.

నవతెలంగాణ- నవాబ్ పేట

మాజీ మంత్రి జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి జన్మదిన సందర్భంగా నేడు బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ యువ నాయకులు టిఆర్ఎస్ పార్టీ అభి మానులు శ్రేయోభిలాషులు నేడు రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు మెండె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. నేడు జడ్చర్ల నియోజక వర్గం కేంద్రంలోని ప్రేమ్ రంగా గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసే రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

చిన్నారుల మృతదేహాలతో గ్రామస్తుల ధర్నా

నవతెలంగాణ-జడ్చర్ల



జడ్చర్ల మండల పరిధిలోని ఉదండాపూర్ గ్రామ శివారులో గల పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు కోసం తీసిన గుంతలో ప్రమాదవశత్తు ఇద్దరు చిన్నారులు పడి మృతి చెందిన ఘటన శనివారం మధ్యాహ్నం చోటు చేసుకున్నది. గ్రామానికి చెందిన ఆరేళ్ల యాదయ్య కు ప్రాజెక్టు సమీపంలో వ్యవసాయ పొలం ఉంది. శనివారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు తల్లితో పాటు కలిసి భాగ్యలక్ష్మి మహేష్ ఇద్దరు కూడా పొలం వద్దకు వెళ్లారు. తల్లి వ్యవసాయ పనిలో ఉండగా ఇద్దరు చిన్నారులు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి గుంతలో పడి మృతి చెందారు. గ్రామస్తులు చిన్నారుల మృతదేహాలను తీసుకుని రిజర్వాయర్ డ్యాం వద్ద గ్రామస్తులతో ధర్నా చేశారు. ధర్నాకు పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. 30 లక్షల నష్టపరిహారం అడగగా ప్రాజెక్టు కంపెనీ వారు పది లక్షలకు ఒప్పుకున్నట్టు సమాచారం. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్వాహకులు కాంట్రాక్టర్స్ తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

కేంద్ర బడ్జెట్ దళితులకు అన్యాయం

- దేశ వ్యాప్తంగా సబ్ ప్లాన్ అమలు చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు
- దళితులను మోసం చేసిన బీజేపీ విధానాలు నశించాలి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ లో దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు విమర్శించారు. ఆదివారం మహబూబ్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ అధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేశారు.బడ్జెట్‌లో దళితులను మోసం చేసిన బీజేపీ విధానాలు నశించాలి అంటూ నినాదాలు చేశారు ముఖ్య అతిదిగా పాల్గొన్న కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ సర్కార్ బడ్జెట్ అంకెలు పెంచడం తప్ప ఆచరణలో దళితుల అభివృద్ధికి చేసింది శూన్యమేనని చెప్పారు బడ్జెట్ లో దళితులకు జరిగిన అన్యాయం పై ప్రతీ ఒక్కరు ప్రశ్నించాలన్నారు . 2025-2026 ఆర్థిక సంవత్సరంలో 50,65,345రూ.దేశంలో 20 కోట్ల జనాభా కలిగిన దళితులకు జనాభా దామాషా ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగలేదన్నారు. కేంద్ర బీజేపీ సర్కార్ గత పదేళ్లగా కాగితాల్లో అంకెలను పెంచుతూ వాటి ఖర్చులో తుంచుతూ దళితులకు అన్యాయమే చేస్తుందని ఆయన విమర్శించారు.20 శాతం జనాభా కలిగిన దళితులకు 16 శాతం మాత్రమే బడ్జెట్లో కేటాయింపులు జరిగాయన్నారు స్పెషల్ కాంపోనెంట్ ప్లాన్ కింద 1,68,478 కోట్లరూ.లు సంక్షేమ బడ్జెట్లో 13,611 కోట్ల రూ. లు కేటాయించగా అంబరిల్లా బడ్జెట్లో 9400 కోట్లు కేటాయించారని చెప్పారు. మొత్తం బడ్జెట్ లో సుమారు 8వేల కోట్ల రూ.లు రివైజ్ చేశారని దీనివల్ల దళితులకు అన్యాయం జరిగిందన్నారు. 2024 - 25 బడ్జెట్లో 1,65,597.70 కోట్ల రూపాయల కేటాయించి ఇప్పుడు ప్రస్తుతం 2025 -26 బడ్జెట్లో కేవలం 3000 కోట్ల రూపాయలు మాత్రమే పెంచారని చెప్పారు.అది కూడా జనాభా దామాషా ప్రకారం పెంచలేదన్నారు. దళితుల బడ్జెట్ ను అంబ్రరిల్లా స్కీం ప్రకారంగా 102 శాఖల ద్వారా ఖర్చు చేస్తున్నారని మొత్తం బడ్జెట్ ను ప్రతి రాష్ట్రానికి ఒక నోడల్ అధికారిని కేటాయించి బడ్జెట్ అంతా ఒకచోట పూల్ చేసి కేవలం దళితుల సంక్షేమం కోసమే వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసమే ఖర్చు చేయాలన్నారు.కానీ కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లగా దళితుల బడ్జెట్ ను దళితేతరులకు ఖర్చుపెట్టిందన్నారు.రోడ్ల భవనాలు పార్కులు వీటన్నిటి అభివృద్ధి కోసం దళితుల బడ్జెట్‌ను ఖర్చు పెట్టారని విమర్శించారు. దళితుల విద్యా, వైద్యం ,ఉపాధి ,మంచినీటి సౌకర్యం రహదారుల సౌకర్యం విద్యుత్ దీపాల సౌకర్యం కోసం దళితుల బడ్జెట్ ను ఖర్చు చేయాలన్నారు దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ చట్టం అమలు చేయకపోవడం వల్ల దళితులకు జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించబడటం లేదన్నారు. దళితులు నేటికీ అక్షరాస్యతలో 64శాతం దగ్గరే ఆగిపోయారని, వారి అక్షరాస్యత అభివృద్ధి కోసం చేసింది శూన్యమన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దళిత మహిళలు 30 శాతం అక్షరాస్యతే కలిగి ఉన్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలకు నోచుకోకుండా ఇల్లు ఉపాధికి నోచుకోవడం లేదన్నారు. దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌ను అంకెల్లో పెంచుతూ వాటిని ఖర్చు చేయడంలో ఘోరంగా విఫలమవుతుందన్నారు. మొత్తం దశాబ్దకాలంలో బీజేపీ సర్కార్ దళితుల కోసం కేటాయించిన బడ్జెట్ ఖర్చు చేసిన నిధులు దళితుల సంక్షేమానికి జరిగిన ప్రయోజనాలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్వేత పత్రం విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. దళితులను మోసగిస్తున్న బడ్జెట్ లు కాగితాలలో అంకెలను మాత్రమే పెంచుతూ వారి ఆకాంక్షలను తుంచేసే విధానాలపై ఉద్యమిం చాలన్నారు.కేంద్ర బీజేపీ సర్కార్ దళితులకు చేసిన అన్యాయాన్ని ప్రజల్లో వివరిం చాలని తెలిపారు. ఈ నిరసనలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల మాణిక్యంరాజు, మీసాల కుర్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి రాధాకృష్ణ రాష్ట్ర కమిటీ సభ్యులు అంతటి కాశన్న,జి.లక్ష్మీదేవి.జిల్లా నాయకులు టంకరి రాములు, వెంకట్రాములు, బాలరాజు, నాగరాజు,ఈశ్వర్ మొగులయ్య మనోహర్ జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కార్పొరేట్లకు అనుకూలం

- సీపీఐ(ఎం) నాయకుల నిరసన
- సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకూ ర్యాలీ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ లో కార్పొరేట్లకు అనుకూలంగా, పేదలకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయం నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీని వెళ్లి అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 1న ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ ఆదాని, అంబానీలకు బడ్జెట్ అనుకులంగా ఉందన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజావ్యతిరేక బడ్జెట్ ప్రవేశపెట్టిందని విమర్శించారు. తెలంగాణకు ఒక్క పైసా కూడా బడ్జెట్లో కేటాయించలేదన్నారు. పాలమూరు రంగారెడ్డికి జాతీయ హోదా కల్పించలేదని, రైల్వే ఇతర ప్రాజెక్టులకు మోక్షం లేదని తీవ్రంగా మండిపడ్డారు.అనంతరం సీపీఐ(ఎం) జిల్లా సీనియర్ నాయకులు కిల్లే గోపాల్ మాట్లాడుతూ 50 లక్షల 65 వేల 345 కోట్ల బడ్జెట్లో తెలంగాణకు జీరో బడ్జెట్ కేటాయించారనిన్నారు. రక్షణ రంగానికి మూడు శాతం, వ్యవసాయ గ్రామీణ అభివృద్ధికి 8.7శాతం, విద్యా వైద్యానికి 3.1శాతం ,సామాజిక రంగానికి 1.2శాతం, గ్రామీణ ఉపాధి హామీకి ఒకటి పాయింట్ ఏడు శాతం, వడ్డీ చెల్లింపులకే 20శాతం, ద్రవ్యలోటుకు 4.8, శాతం ఈ రకంగా బడ్జెట్‌ను రూపకల్పన చేయడమంటే కార్పొరేట్లకు దేశ సంపదను కట్టబెట్టడం అని తీవ్రంగా విమర్శించారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం)జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నల్లవెల్లి కురుమూర్తి ,జిల్లా కమిటీ సభ్యులు బి చంద్రకాంత్,కడియాల మోహన్,రాజ్‌కుమార్ లక్ష్మయ్య ,రాములు, మాణిక్యం రాజు, బాలరాజు ,నాగరాజు,ప్రసాద్ ,జాంగిర్, వెంకట్ రాములు,మహేందర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్ నగర్‌ను అభివృద్ధి చేయడమే నా లక్ష్యం : ఎమ్మెల్యే



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.ఆదివారం యూనిక్ ప్యాలెస్ ఫంక్షన్ హాలు లో మహబూబ్ నగర్ ముస్లిం యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డిగారి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని ఆయన చెప్పారు. మైనారిటీల అభివృద్ధికి 45 కోట్ల రూపాయలను మంజూరు చేసినందుకు ముందుగా మనం ముఖ్యమంత్రి గారికి కృతజ్ఞతలు తెలియజేయాలని ఆయన చెప్పారు.రానున్న బడ్జెట్లో మరిన్ని నిధులు తెచ్చే ప్రయత్నం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం ద్వారా చాలా మంది బాలికలు బయటికి వస్తున్నారన్నారు. ప్రతి బస్ లలో కూడా ఇప్పుడు 60శాతం దాకా మహిళా ప్రయాణికులే ఉంటున్నారని తెలిపారు. ఈ బస్ ప్రయాణాన్ని దూరప్రాంతాలకు పోయి ఉన్నత విద్య అభ్యసించడానికి ఉపయోగ పడుతుందన్నారు.మరికొందరికి వివిధ రకాల అవసరాల దృష్ట్యా ఈ బస్ ప్రయాణాన్ని వినియోగించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.సమాజం మారుతుందన్నారు. మనం కూడా మారాలని, చదువుకుంటే భవిష్యత్తు బాగుంటుందన్నారు. జీవితంలో ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా సంతోషంగా జీవించడానికి చదువు ఒక్కటే సరైన మార్గమని ఆయన చెప్పారు. పాలమూరు యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ కాలేజ్ మరియు న్యాయ కళాశాల తెచ్చుకోవడం జరిగిందన్నారు. అలాగే మైనారిటీ విద్యార్థుల కోసం మదినా ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రాంగణంలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.పేద విద్యార్థులకు ఎలాంటి పరిస్థితుల్లో విద్య దూరం కాకూడదనే ఉద్దేశం మహబూబ్ నగర్ విద్యా నిధి ఏర్పాటు చేశామని, తద్వారా పేద మధ్యతరగతి విద్యార్థులకు, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన కోసం, అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో అత్యవసర సదుపాయాల కోసం ఈ విద్యా నిధి నిధులు ఉపయోగిస్తామని ఆయన చెప్పారు.విద్యా నిధి ద్వారా ఈ నెల 6 నుంచి 9వ తేది వరకు విశాఖ పట్నంలో జరగనున్న అంతర్జాతీయ ఓపెన్ కరాటే పోటీలకు వెళ్ళే విద్యార్థులకు ఖర్చులు నిమిత్తం 25 వేల రూపాయలను అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ మోయిన్ అలి, మక్సూద్, సాదుల్లా, ఖాజీ, గౌస్ సాబ్, అవాస్ సాబ్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ ,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, అవేజ్, అజ్మత్ అలి, అఫ్రోజ్ ,జహీర్ , ప్రవీణ్ కుమార్, మహ్మద్ రియాజుద్దీన్ , తఖి, ఇమ్రాన్ ఖురేషీ, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మహిళా సాహిత్య సంస్థ సేవలు అభినందనీయం

- ఓయూ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి
- సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ రచించిన వాణి శతకం ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబ్ నగర్

సాహిత్య రంగంలో తెలంగాణ మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ సేవలు అభినందనీయమని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ 5వ వార్షికోత్సవ వేడుకలను ఆదివారం జిల్లా కేంద్రంలోని భారత్ స్కౌట్స్ గైడ్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ రచించిన వాణీ శతకం ఆవిష్కరణ మహోత్సవం వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఆయన మాట్లాడుతూ పిల్లల చేత రామాయణ, భారత భాగవతతాలు చదివించాలని నైతిక విలువలకు మానవతా విలువలుకు శతక ప్రక్రియ దోహద పడుతుందన్నారు. జ్ఞానాన్ని అందించే వాణి కరుణ ఉండాలన్నారు.

చక్కటిజ్ఞానాన్ని ప్రసాదించే సరస్వతి పుట్టినరోజు వాణీ శతకం ఆవిష్కరించడం సంతోషమన్నారు. మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ చేస్తున్న సాహిత్య కృషిని కొనియాడారు.అదేవిధంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆచార్య మసన చెన్నప్ప మాట్లాడుతూ వేదాలు, శాస్త్రాలు, కావ్యాలు వాణి కరుణ వల్లనే ఆవిర్భావిస్తాయన్నారు. వాణీ శతకము భక్తి ప్రపత్తులతోకూడుకొని ఉందన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ స్వర్ణ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ 5సంవత్సరాల నుంచి చేస్తున్న సాహితీ సేవలను కొనియాడారు. చుక్కాయ పల్లి శ్రీదేవిగారు చక్కగా పుస్తక సమీక్ష చేశారు. డా. పొద్దుటూరి ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో సాహిత్యాభిలాషను రేకెత్తించేలా సంస్థ చేస్తున్న సాహిత్య కార్యక్రమాలను కొనియాడారు. గంటా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాలమూరు జిల్లా కవులకు కళాకారులకు నిలయమన్నారు. మహిళలు సాహిత్య సంస్థను నడుపుతూ చక్కటి కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమ న్నారు. కార్యక్రమంలో డా.నల వోలు నరసింహా రెడ్డి, సంస్థ ప్రధాన కార్యదర్శి జి.శాంతారెడ్డి, టి.శ్రీలక్ష్మి పురుషోత్తంరెడ్డి, శివార్చక విజయకుమార్, రావూరి సూర్యనారాయణ, రావూరి కృష్ణ కుమార్,మేకల అనురాధ, సావిత్రి, ఖాజామైనద్దీన్,గుముడాల చక్రవర్తిగౌడ్, బోల యాదయ్య పాల్గొన్నారు.

యువతకు మేలుకొలుపు... 'సుద్దాల హనుమంతు సంస్కృతికోత్సవాలు'



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

యువతలోని సృజనను వెలికి తీసి మేలుకొలుపుగా నిలిచే సుద్దాల హనుమంతు సంస్కృతికోత్సవాలను ఈ నెల 5, 6 తేదీల్లో ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కాలేజీ గ్రౌండ్స్ లో నిర్వహిస్తున్నట్లు, వాటిని విజయవంతం చేయాలని సుద్దాల హనుమంతు సాంస్కృతిక ఉత్సవాల వేదిక కమిటీ గౌరవాధ్యక్షులు డా.మధుసూదన్‌రెడ్డి, అధ్యక్షులు జనార్ధన్ వెల్లడించారు. ఆదివారం స్థానిక సుశ్రుత ప్రజా వైద్యశాలలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సాంస్కృతిక ఉత్సవాలకు జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలల యాజ మాన్యాలు, విద్యార్థుల నుంచి మంచి స్పందన వస్తుందని వారు వెల్లడించారు.బతుకమ్మ, కోలాటం, కవి సమ్మేళనం అంశాల్లో వయోధికులకూ అవకాశం ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. జానపద నృత్యాలు, వెస్టన్ డాన్స్, కోలాటం, బతుకమ్మ, జానపద గేయాలు, ఏకపాత్రాభినయం, లఘు నాటికలు, చిత్రలేఖనం అంశాల్లో యువత ప్రతిభను సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఈ ఉత్సవాలు దోహదం చేయనున్నాయని వారు వెల్లడి ంచారు.ఈ సమావేశంలో సుద్దాల హనుమంతు సంస్కృతిక ఉత్సవాల వేదిక ప్రధాన కార్యదర్శి వి.కురుమూర్తి, ఉపాధ్యక్షులు కురుమయ్య, ప్రమోద్, రాములు, కార్యదర్శులు ప్రశాంత్, భరత్ పాల్గొన్నారు.

5న దేశవ్యాప్త ఆందోళనలు

- ప్రజాసంఘాల నాయకులు
- బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా నిరసనలు
- సీఐటీయూ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్పొరేట్లకు అనుకూలంగా పేదలకు వ్యతిరేకంగా ఉందని, బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 5న దేశవ్యాప్త ఆందోళనలు నిర్వహిస్తున్నట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఆదివారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సీఐటీయూ ,వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కడియాల మోహన్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి లక్ష్మయ్యలు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, రైతు, వ్యవసాయ కూలీ, ప్రజా వ్యతిరేక బడ్జెట్ గా అభివర్ణిస్తూ , కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా ఉన్నాయని తెలిపారు.వ్యవసాయ ఉపాధి హామీకి బడ్జెట్‌ను తగ్గించడానికి వ్యతిరేకంగా, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఎంఎస్పి చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ విషయంపై దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 5న దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో బుధవారం ధర్నా ప్రదర్శన నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.పెద్ద ఎత్తున కార్మికులు కర్షకులు వ్యవసాయ కూలీలు ప్రజలు ఈ కార్యక్రమానికి హాజరు కావాలని వారు కోరారు. ఇందులో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వరదగాలన్న, సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ ,జిల్లా నాయకులు రాజ్ కుమార్ ,ప్లంబర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎండి ముక్తార్ ఖాన్, నాయకులు మోహన్ రావు ,సయ్యద్ జాంగిర్, తదితరులు రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు .

నవతెలంగాణ 2
వనపర్తి
సోమవారం ఫిబ్రవరి 3. 2025 www.navatelangana.com

కేంద్ర బడ్జెట్లో మైనార్టీ సంక్షేమానికి మొండి చెయ్యి

- ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి



కేంద్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి బడ్జెట్లో మొండిచెయ్యి చూపించిందని, 50 లక్షల కోట్ల బడ్జెట్లో మైనార్టీలకి కేవలం 3350 కోట్లు కేటాయించడం చాలా అన్యాయమని ఆవాజ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎండి జబ్బార్ అన్నారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో కూడా గతంలో కేటాయించిన వాటికంటే పెద్ద ఎత్తున కోతలు విధించారని పేర్కొన్నారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ లో 700 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. ఒకవైపు వక్ఫ్ భూములను డిజిటలైజ్ చేస్తామని చెప్తూనే, రెండోవైపు వక్ఫ్ బడ్జెట్ లో కోతలు విధించిందన్నారు. మైనార్టీ విద్య బడ్జెట్లో 900 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ కోతలు విధించి మైనార్టీ నిరుద్యోగ యువత ఆశలపై నీళ్లు చల్లిందన్నారు. రాష్ట్రాల్లోని మైనార్టీ డెవలప్మెంట్ కార్పొరేషన్లకు నిధులు సమకూర్చి, మైనారిటీ యువతకి, చిన్న వృత్తులు చేసుకునే వారికి ఆర్థిక సహాయం అందజేయాల్సిన నేషనల్ మైనారిటీ డెవలప్మెంట్ కార్పొరేషన్ కు నిధుల కేటాయింపులే లేవన్నారు. కేంద్ర ప్రభుత్వ స్కీములకు సంబంధించిన బడ్జెట్లో 900 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. అలాగే సామాజిక సేవలకు సంబంధించినటువంటి బడ్జెట్లో 1200 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. వివిధ డిపార్ట్మెంట్లకు సంబంధించిన స్కీములను ఒకే గొడుగు కింద అమలు చేసే అంబరిల్లా స్కీమ్స్ సంబంధించిన బడ్జెట్లో కూడా 1200 కోట్ల రూపాయల కోత విధించిందన్నారు. మైనార్టీ సంక్షేమ బడ్జెట్ చూసినప్పుడు కోతలు, తగ్గింపులే కనిపిస్తున్నాయన్నారు. మైనార్టీ సంక్షేమం పట్ల కేంద్ర ప్రభుత్వం వివక్ష పాటిస్తున్నదన్నారు. బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం వివక్షను ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. బడ్జెట్ కేటాయింపుల్లో వివక్షను నిరసిస్తూ ఆందోళనలకు పిలుపు నిచ్చిందన్నారు.

కరాటే లో ప్రతిభ చాటిన విద్యార్థులు



నవతెలంగాణ -ఆత్మకూరు

వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగిన చంద్రశేఖర్ మెమోరియల్ తెలంగాణ ఇంటర్ స్టేట్ కరాటే చాంపియన్ షిప్ టోర్నమెంట్లో ఆత్మకూరు విద్యార్థుల ప్రతిభ చాటారు అరవింద్ : గోల్డ్ మోడల్ , కప్ సాయి గణేష్ : గోల్డ్ మెడల్ గౌరీ శంకర్ : గోల్డ్ మోడల్, భవ్య శ్రీ : గోల్డ్ మోడల్, రమ్యశ్రీ : గోల్డ్ మోడల్,, ఇంతియాజ్ : గోల్డ్ మోడల్,అక్షిత : సిల్వర్ మోడల్ మూలమల్ల,రంజిత్ : గోల్డ్ మోడల్, ఉమేష్ : గోల్డ్ మోడల్, యశ్వంత్ : గోల్డ్ మోడల్, సాధించినట్లు కరాటే మాస్టర్ నరేందర్ తెలిపారు.

ఫ్యామిలీ దాబా ప్రారంభం

- హాజరైన మార్కెట్ చైర్మన్ ప్రశాంత్..



నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండల కేంద్రంలో నూతనంగా శ్రీ సాయి ఫ్యామిలీ దాబాను ఆదివారం నాడు నర్సింగపురం గ్రామానికి చెందిన యువజన నాయకులు నరసింహ గౌడ్ వారి మిత్రబృందం సభ్యులు కలిసి ఏర్పాటు చేశారు. మదనాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ పల్లెపాగ ప్రశాంత్,ఆయా పార్టీల నాయకులు ఫ్యామిలీ ధాబా ప్రారంభోత్సవానికి హాజరై పూజలు చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జగదీష్, పట్టణ అధ్యక్షులు రామకృష్ణ,మండల యూత్ మాజీ అధ్యక్షులు మహేష్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ తూము విజయ్, నాయకులు హనుమాన్ రావు,స్వామి గౌడ్,కొండన్న, మాజీ వార్డు సభ్యులు వడ్డె బాలస్వామి,మాజీ సర్పంచ్ రామన్నాడు కురుమూర్తి, ఆయా గ్రామాల నాయకులు,యువకులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలో

మూలమల్ల జట్టు ప్రథమ బహుమతి

- మొదటి బహుమానం రూ.10,001
- రెండో బహుమానం రూ. 5001
- వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు., పట్టణంలోని వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో గత కొన్ని రోజులుగా నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ లో భాగంగా మొదటి బహుమతి మూలమల్ల టీం సాధించగా, రెండవ బహుమతి ఆత్మకూరు మినీ స్టేడియం టీం గెలుపొందారు. ఈ కార్యక్రమాన్ని విరాట్ 11 నిర్వహించడం జరిగింది. మొదటి బహుమానం 10,001 బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి ఇవ్వడం జరిగింది, రెండో బహుమానం కె నరసింహ బిజెపి సీనియర్ నాయకులు 5001 అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథు లుగా బిజెపి అధ్యక్షులు అశోక్ భూపాల్, రాష్ట్ర బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మనోజ్ గౌడ్ , జిల్లా ఎస్సీ మోర్చా నాయకులు బోరెల్లి రాము ,మండ్ల సురేష్, సద్దల వెంకటరాములు , పోలేన రాజు , కాంగ్రెస్ నాయకులు అఫ్రాన్ ,క్రికెట్ మేనేజ్మెంట్ టీం కురుమూర్తి హజరై మాట్లాడారు.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వివేక నంద సేవా సమితి అధ్యక్షులు బాలు మాట్లాడుతూ. యువకులు క్రీడాలో రాణించాలని ఇంకా క్రీడాలో ఉన్నత స్థాయికి చేరాలన్నారు. .అశోక్ భూపాల్ మాట్లాడుతూ క్రీడా రంగంలో ప్రతిభ కనబరిచిన వారికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో 2శాతం క్రీడా రంగానికి కేటాయిస్తారని తెలిపారు. క్రీడలు ఆడటం వల్ల మానసిక శారీరక ఆరోగ్యంగా ఉంటారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన సహాయం చేసి ముందుండి నడిపించిన ప్రతి ఒక్కరికి వివేకానంద సేవ సమితి ,విరాట్ 11 టీం ధన్యవాదాలు తెలిపారు .

2 టీఎంసీలకు తగ్గిన ప్రాజెక్టు నీటి నిలువ

నవతెలంగాణ - ఆత్మకూరు



మహబూబ్ నగర్ జిల్లాలోని ప్రియదర్శని జూరాల ప్రాజెక్టులో ఆదివారం ఉదయం నాటికి 2.07 టీఎంసీలుగా ఉన్నది. దీనితో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదివరకు వరి పంట వేసినారు ,పంట పూర్తయ్యే నాటికి నీరు మొత్తం అందుతుందో లేదోఅని ఆందోళన చెందుతున్నారు. ప్రాజెక్టు మొత్తం నేటి సామర్థ్యం 9.657 టీఎంసీలు, ఆవిరి ద్వారా 89, ఎడమ కాలువకు 920, మొత్తం అవుట్ ఫ్లో 1,412 టీఎంసీలుగా ఉన్నట్లు ప్రాజెక్టు అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు తెలిపారు.

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీకి ఘన సన్మానం

నవతెలంగాణ ఆత్మకూరు



ఆదివారం హైదరాబాదులోని ఎంబీభవన్ లో ఇటీవల సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నిక కాబడిన అమరచింత వాసి జాన్ వెస్లీని అమరచింత వాసులు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.విద్యార్థి సంఘం నుంచి వివిధ సంఘాలలో ఉన్నత పాత్ర పోషిస్తూ రాష్ట్ర సిపిఐ(ఎం) పార్టీ కార్యదర్శి హెూదాకు ఎంపిక కావడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. అనేక ఉద్యమాలు చేస్తూ విజయాలు సాధించినట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) మండల నాయకులు బి వెంకటేష్, టి రఘు,జి శ్రీను, నాగరాజు ఉన్నారు.

కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) నిరసన

- బీహార్, న్యూఢిల్లీ ఎన్నికల కోసమే నిధులు ఎక్కువగా కేటాయింపు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి. జబ్బార్



నవతెలంగాణ-వనపర్తి

2025- 26 సంవత్సరానికి సంబంధించిన కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని పట్టణ కార్యదర్శి ఎం .పరమేశ్వర చారి అధ్యక్షతన ఆదివారం చేపట్టారు. .ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. డి. జబ్బార్ పాల్గొని ప్రసంగిస్తూ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశపెడుతూ" దేశమంటే మట్టికాదోయ్- దేశమంటే మనుషులోయ్" అన్న గురజాడ సూక్తిని తెలుపుతూ బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించారన్నారు .చాలా సంతోషమని, కానీ ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్, పద్దుల్లో చూస్తే దేశమంటే పేదలు కాదోయ్- దేశమంటే ధనవంతు లోయ్ అన్నట్లుగా ఉందన్నారు. నూటికి 95 శాతం గా ఉన్న పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి వెసులుబాటు లేకుండా బడ్జెట్ బద్దులు ప్రకటించారన్నారు. కార్పొరేట్ సంస్థలకు ధనవంతులకు, అనుకూలంగా ఈ బడ్జెట్లో అనేక పద్ధతులున్నాయన్నారు. అందుకోసమే పెట్టుబడిదారుల సంఘాలు సిఐఐ ఇతర సంస్థలు హర్షం వ్యక్తం చేస్తున్నాయన్నారు. ప్రెస్ మీట్ లు పెట్టి ప్రకటిస్తున్నాయని, పేదలు పనిచేసే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత బడ్జెట్లో 89 వేల కోట్లు కేటాయిస్తే ,నేటి బడ్జెట్లో 86 వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. 3000 కోట్లు తగ్గించారన్నారు వ్యవసాయ రంగానికి గత బడ్జెట్ కన్నా పదివేల కోట్లు తగ్గించారు .ఎరువుల సబ్సిడీకి 11 వేల కోట్లు కోత పెట్టారన్నారు. ప్రధాని మోడీ దేశంలో 25 కోట్ల మందిని దారిద్ర రేఖకు ఎగువకు తెచ్చామంటూనే ,2029 వరకు 80 కోట్ల మంది భారతీయులకు 5 కిలోల బియ్యం ఇస్తానన్నారు. అంటే 80 కోట్ల మంది భారతీయులు దారిద్రరేఖకు దిగువన ఉన్నారని చెప్పకనే చెప్తున్నారు. కాబట్టి 25 కోట్ల మంది ప్రజలు దారిద్రరేఖకు ఎగువకు వచ్చారనేది బూటకం. దళితులకు ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ చట్టప్రకారం వారి జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలకు 16శాతం జనాభా ఉంది. 16శాతం బడ్జెట్లో నిధులు కేటాయించాలి. కానీ ఐదు శాతం మాత్రమే నిధులు కేటాయించారు. ఎస్టీలకు ఏడు శాతం జనాభా ఉంది. వారి జనాభా కనుగుణంగా ఏడు శాతం నిధులు కేటాయించాలి .కేవలం రెండు శాతం నిధులు మాత్రమే కేటాయించారు. అంటే దళితులను అంటే దళితులను, గిరిజనులను మోసం చేయడం తప్ప ఇంకోటి కాదని తెలిపారు. విద్య, వైద్యానికి కేవలం మూడు శాతం లోపే నిధులు కేటాయించారు. కార్పొరేట్లకు పన్ను రాయితీలు మరియు బ్యాంకులకు ధనవంతులు అప్పులు ఎగవేస్తే దానికి అవకాశం ఇచ్చేందుకు ఈ బడ్జెట్ ఉంది. 50 లక్షల 65,345 కోట్ల బడ్జెట్లో 12 లక్షల 76,388 కోట్లు దాదాపు 25శాతం వడ్డీ చెల్లింపులకే కేటాయించారు. ఈ బడ్జెట్ ఎన్నికల బడ్జెట్ గా ఉంది. బీహార్, న్యూఢిల్లీ ఎన్నికల కోసం ఆ రాష్ట్రాలకు నిధులు ఎక్కువగా కేటాయించారు. తెలంగాణకు మొండి చేయి చూపారు. తెలంగాణ నుండి బిజెపి ఎంపీలు ఎనిమిది మంది గెలిచారు. ఇద్దరు కేంద్ర మంత్రులు అయ్యారు. కానీ వీరి వల్ల తెలంగాణ రాష్ట్రానికి ఒక్క రూపాయి తీసుకురాలేకపోయారు. ప్రజలు వీరిని ప్రశ్నించాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏ .లక్ష్మి, ఎం .రాజు, ఉమాదేవి,వనపర్తి పట్టణ నాయకులు డి. కురుమయ్య, గంధం మదన్, జి.గట్టయ్య, జి.బాలస్వామి, రాబర్ట్, జీ .మన్యం, త్యాగయ్య డి. బాలరాజు తదితరులు పాల్గొన్నారు

అమరచింత : మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బడ్జెట్ పైన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రమేష్, మండల్ నాయకులు అజయ్ మాట్లాడుతూ గద్వాల్ టూ మాచర్ల రైల్వే లైను, కృష్ణ టూ వికారాబాద్ రైల్వే లైనుకి బడ్జెట్ లో నిధులు కేటాయూంచాలని డిమాండ్ చేశారు. డీకే అరుణ అరుణ అనేక హామీలు ఇచ్చి బడ్జెట్ లో తెలంగాణ కి అన్యాయం చేశారు. ప్రజలు ప్రజా వ్యతిరేక యూనియన్ బడ్జెట్ 2025-26 ను తీవ్రంగా ఖండించారు, ఇది దేశంలోని శ్రామిక ప్రజలను మరోసారి మోసగించింది. తన ప్రసంగంలో ఆర్థిక మంత్రి సక్షం అంగన్వాడి, పోషన్ 2.0 ను ప్రశంసించారు. (మునుపటి ఐసిడిలు) పథకం మరియు ఈ పథకం కోసం "ఈ పోషక నిబంధనలకు ఖర్చు నిబంధనలు మెరుగుపడతాయి" అని ప్రకటించారు. సాక్షం అంగన్వాడి మరియు పోషన్ 2.0 లకు బడ్జెట్ కేటాయింపుగా ఈ ప్రకటన మోసపూరితమైనదిగా మారింది. 2025-26 పథకం రూ. 21960.00 కోట్లు రూ. 21809.64 సిఆర్ బడ్జెట్ వ్యయం 2023-24లో, కేవలం రూ .150.36 కోట్లు. గత సంవత్సరం బడ్జెట్ అంచనా రూ. 21200.00 కోట్లు. మేము ద్రవ్యోల్బణాన్ని పరిశీలిస్తే, బడ్జెట్ కేటాయింపులో వాస్తవ తగ్గింపు ఉంటుంది.అనుబంధ పోషణకు ఖర్చు నిబంధనలు చివరిసారిగా 2017 లో సవరించబడ్డాయిమేము దీనిని వాస్తవ పెరుగుదలగా లెక్కించినప్పటికీ, సుమారు 10 కోట్ల లబ్ధిదారులకు (8 కోట్ల మంది పిల్లలు మరియు 2 కోట్ల మంది గర్భిణీ స్త్రీలు సంవత్సరానికి 300 రోజులు చనుబాలివ్వడం. మా పిల్లలు 37% (0-6 సంవత్సరాలు) లేదా దాదాపు ఆరుగురు కోట్ల పిల్లలు కుంగిపోతారు మరియు వారిలో 17శాతం లేదా 2.7 కోట్ల మంది పిల్లలు తక్కువ బరువుతో ఉన్నారని ప్రభుత్వ డేటా కూడా చూపిస్తుంది. భారతదేశంలో ప్రతి సంవత్సరం దాదాపు 8.8 లక్షల మంది అండర్ ఫైవ్ పిల్లలు మరణిస్తున్నారు. 2022 బడ్జెట్లో రెండు లక్షలు (14 లక్షలలో) సిక్షామ్ అంగన్వాడిస్' నిర్మించాలని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఈ రోజు నాటికి, ఒక లక్ష కేంద్రాల కన్నా తక్కువ మాత్రమే అనుమతి కూడా మంజూరు చేయబడింది. ఈ సంవత్సరం, ఐసిడిలు యాభై సంవత్సరాలు పూర్తి చేస్తున్నప్పుడు, 3.38 లక్షలకు పైగా అంగన్వాడి కేంద్రాలకు శుభ్రమైన తాగునీరు లేదు మరియు 4.61 లక్షల కేంద్రాలకు టాయిలెట్ సౌకర్యాలు లేవు. ఈ విధంగా 'విశ్వ గురు' తన పిల్లలకు చికిత్స చేసి, మమ్మల్ని 'వికాసిత్ భారత్' కి నడిపిస్తోంది. డబ్ల్యుసిడి మంత్రిత్వ శాఖ కింద 'బేటి బచావో బేటి పద్దవో' లేదా పిఎం మాటూ వందనా యోజన పథకాలలో ఇతర పథకాలలో పెరుగుదల లేదు.గడ్డి రూట్ స్థాయి సంరక్షకుల గురించి బడ్జెట్ ప్రస్తావించబడలేదు, దాదాపు 26 లక్షల అంగన్వాడి కార్మికులు మరియు సహాయకులు, వారు 2018 నుండి నెలకు రూ .4500 మరియు రూ .2250అంగన్వాడి కార్మికులకు మరియు సహాయకులకు గ్రాట్యుటీని మంజూరు చేసే సుప్రీంకోర్టు ఉత్తర్వులను ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది మరియు గ్రేడ్ III మరియు IV ప్రభుత్వ ఉద్యోగులుగా క్రమబద్ధీకరించడానికి వేతనాలు మరియు గుజరాత్ హైకోర్టు ఆదేశాలను సవరించారు. బడ్జెట్ ఆశా కార్మికులు మరియు ఎండిఎం కార్మికులు మరియు ఇతర స్కీమ్ కార్మికులను కూడా విస్మరించింది. ఈ కార్యక్రమం లో సీపీఐ(ఎం) నాయకులు శ్యామసుందర్, రవి, రవి, బొగ్గు తిరుపతి, వెంకటేష్, రమేష్, మల్లేష్, రవి ప్రకాష్, పాషా,వినోద్, తదితరులు పాల్గొన్నారు.



అసెస్మెంట్ నంబర్లు ఇవ్వాలని లబ్ధిదారుల ఆందోళన

నవతెలంగాణ -ఆత్మకూరు



వనపర్తి జిల్లా జిల్లా అమరచింత మున్సిపాలిటీ పరిధిలో ప్రైవేటు వెంచర్లు గత కొన్ని సంవత్సరాలు క్రితం స్కీం లెక్క ద్వారా డబ్బులు కట్టిన వారికి బాండు పేపర్ పై ఇచ్చినవారు రిజిస్ట్రేషన్ చేయకపోవడంతో ఆ యొక్క వెంచర్లో సుమారు 582 మంది ఆదివారం దానిపై సమావేశం ఆదివారం ప్లాట్ల ప్రదేశంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసర్వేనెంబర్ 582 అప్పటి ఆ సర్వే నెంబర్ ద్వారా స్కీం కట్టించుకొని ఆ యొక్క లబ్ధిదారులకు బాండ్ పేపర్ తో ప్లాట్ నెంబర్ కూడా ఇచ్చి వారికి ప్లాటు అప్పచెప్పారు ఇప్పుడు ఆ యొక్క ప్లాటుదారులకు సుమారు లక్ష రూపాయలు ఇస్తేనే నేను రిజిస్ట్రేషన్ చేస్తానని యజమానులు ఎల్లా సుదర్శన్ మరియు బాలస్వామి ఇప్పుడు వాళ్లని ఆ డబ్బులు అడగడంతో అందరు కూడా ఆ యొక్క స్థలంలో చెట్లను తొలగించి వారి వారి ప్లాట్లను స్వాధీనం చేసుకోవాలని ఆ యొక్క లబ్ధిదారులు ఈరోజు సమావేశం ఏర్పాటు చేసుకున్న సమావేశంలో సీపీఐ(ఎం) మాజీ వైస్ చైర్మన్ జీఎస్ గోపి ముఖ్య అతిథిగా పాల్గొని వారికి మద్దతుగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు పరిశీలించి లబ్ధిదారులకు అసెస్మెంట్ నెంబర్లు ఇవ్వగలరని అభయం గా నిలిచారు. పూర్తిస్థాయిలో మద్దతిస్తానని ఆయన పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో ముఖ్యమైన ప్లాట్ లబ్ది పొందిన వారు పాల్గొన్నారు .

జాతీయ నాస్తిక మేళ కరపత్రం విడుదల



నవతెలంగాణ - ఆత్మకూరు

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం లోని గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నిడమర్రు గ్రామంలో ఈనెల 8 ,9 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే 33 వ జాతియ నాస్తిక మేళాను జయప్రదం చేయాలని జాతీయ నాస్తిక మేళ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎ.భాస్కర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో అమరచింత జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో సిపిఎం, సిపిఐ, ఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులతో కలిసి మేళాకు సంబంధించిన కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు.ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ ప్రజా సంస్కృతిలో భాగంగా ఈ పండుగను 32 సంవత్సరాల క్రితం చార్వాక ఆశ్రమంలో రామకృష్ణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నాస్తిక ఉద్యమం అంటే కేవలం దైవ భావాన్ని తిరస్కరించడమే కాదు అది శాస్త్రీయ ఆలోచన విధానం అని ప్రజలు గుర్తించాలని అన్నారు. ప్రశ్నించడం ద్వారానే ప్రజలు అభివృద్ధి సాధిస్తారని తెలిపారు. ప్రశ్న లేకపోతే ఏ అంశమైన మనం తెల్పుకోలేమని అన్నారు.మత సంబంధమైన అశాస్త్రీయ అంశాలను ప్రవేశపెట్టి వాటినే మన పిల్లలపై రుద్దుతున్నారని ఆరోపించారు. అంశాలపై మేధావులు ప్రొఫెసర్లు భౌతికవాదులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ మేళాకు కుటుంబాలతో సహా తరలివచ్చి విజయవంతం చేయాలని భాస్కర్ కోరారు. కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాసులైన్ నాయకులు రాజు అజయ్ విజయ రాములు సిరాజు అబ్రహం కుతుబ్ రవికుమార్ ప్రభాకర్ రఘు శ్యామసుందర్ రవీందర్ కళానందం మస్లమని పలువురు పాల్గొన్నారు.

ఎస్సీ ,ఎస్టీ కాలనీల అభివృద్ధికి నిధుల మంజూరు

- నేతల ఫోటోలకు పాలాభిషేకం చేసిన నాయకులు



నవతెలంగాణ - పెబ్బేరు

ఎస్సీ ఎస్టీ గ్రామాల అభివృద్ధికి కోటి 30 లక్షల నిధులు ప్రభు త్వం మండలంలోని పలు గ్రామాలకు మంజూరు చేయడం జరిగింది. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ప్రతిపాదనలతో కూడిన అభ్యర్థనలను సాను కూలంగా స్పందించి ప్రభుత్వం పెబ్బేరు మండలానికి ఒక కోటి 30 లక్షలు ఎస్సీ సబ్ ప్లాన్లు సీసీ రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను నిర్మించుకునేందుకు నిధులను మంజూరు చేయడంతో ఎమ్మెల్యే కి కొత్త సూగూర్ గ్రామంలోని హరిజనవాడలో (Sc కాలనీ)లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి పార్లమెంటు సభ్యులు మల్లు రవికి గౌరవ ఎమ్మెల్యే మెగారెడ్డికి గ్రామ ప్రజలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వారి చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది.ఇ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మార్కెట్ డైరెక్టర్లు రామన్ గౌడు, మోతే రాములు, ఆంజనేయులు, నాయకులు సురేందర్ గౌడ్, గంధం రాజశేఖర్,రాములు యాదవ్, శివకుమార్, శివసాయి, D.వెంకటేష్, శివ, రాజేష్,గోవింద్,శివ, వినయ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

కరపత్రాలు ,గోడ పోస్టర్లు విడుదల

నవతెలంగాణ - ఆత్మకూరు

ఫిబ్రవరి 7న జరిగే ఏబీసీడీల వర్గీకరణ కార్యక్రమానికి మాదిగ సోదరులు ఉపకులాలు పెద్ద ఎత్తున హైదరాబాద్ కు తరలి రావాలని వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా దగ్గర ఆత్మకూరు ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షుడు దండు శ్రీను ఆధ్వర్యంలో పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు,ఎంఎస్పీ వనపర్తి జిల్లా అధ్యక్షుడు అజ్జపాగా లక్ష్మణ్, అంబేద్కర్ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు బాలమన్యం, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మదనపురం ఇంచార్జీ అజ్జపాగ మాసన్న, గాలి పంపు శ్రీనివాసులు, ఎమ్మార్పీఎస్ ఆత్మకూర్ మండల ఉపాధ్యక్షుడు రేవల్లి శ్రీను, కృష్ణ కుమార్, పట్నం కురుమూర్తి, వేణు, బాబు జగ్జీవన్ రావు సంఘం అధ్యక్షుడు జానకి రాములు, పాల్గొన్నారు.

వీపనగండ్ల :మండల కేంద్రంలోని ఎస్సీ అంబేద్కర్ కాలనీలో కమ్యూనిటీ హాల్ దగ్గర ఎమ్మార్పీఎస్ మండల కమిటీ వేల గొంతులు లక్ష డప్పులు కరపత్రాలు, గోడ పోస్టర్లను విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మీసాల నాగరాజు,ఎమ్మెస్ ఎఫ్ వనపర్తి జిల్లా అధ్యక్షులు మొలకపల్లి పరశురాములు మాదిగ, మామీసాల శీను మాదిగ ఎమ్మెస్ ఎఫ్ సీనియర్ నాయకులు దేవుని రమేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ చిన్నంబావి మండల అధ్యక్షులు రామకృష్ణ మాదిగ పిఎస్ పానగల్ మండల అధ్యక్షులు దయపు కృష్ణ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు బండారు విష్ణు మాదిగ, ప్రవీణ్ మాదిగ రాజశేఖర్ మాదిగ మీసాల గంగారాం మాదిగ దయ్యపు నాని మాదిగ గడ్డమీద కరుణాకర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి డి వెంకటేష్

నవతెలంగాణ - పెబ్బేరు



ఎస్సీ ఎస్టీ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ధారపోగు వెంకటేష్ అన్నారు. పెబ్బేరు మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కింద ఎస్సీ ఎస్టీ కాలనీలో సీసీ డ్రైనేజీ నిర్మాణాలకు కోటి 20 లక్షలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో, వన పర్తి నియోజకవర్గాన్ని తూడి మేఘారెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధివైపు పరుగులు పెడుతుందన్నారు.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే మెగా రెడ్డికి మండలం లోని ఎస్సీ, ఎస్టీ గ్రామాల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మృతుడికి ఘన నివాళులు

నవతెలంగాణ - ఆత్మకూరు



అమరచింత మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు కల్లు గీత సంఘం చైర్మన్ నాగరాజ్ గౌడ్ గారి పెద్దనాన్న కేశం తిప్పన్న గౌడ్ మృతి చెందాడు.ఈ విషయం తెలుసు కున్న నాయకులు పార్థివ దేహానికి పూల మాలలతో ఘనంగా నివాళు లు అర్పించారు. మక్తల్ని యోజకవర్గ శాసన సభ్యులు డా. వాకిటి శ్రీహరిగారి సోదరుడు కాంగ్రెస్ నాయకులు మక్తల్ మాజీ ఉపసర్పంచ్ వాకిటి శేషగిరి , వనపర్తి జిల్లా కార్యదర్శి అయాబ్ ఖాన్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేణు గౌడ్, మాజీ అధ్యక్షులు తులసీ రాజ్, అమరచింత పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, ఉండెకోడ్ మాజీ ఎంపీటీసీ నీరజ్, నర్వ వెంకటేశ్వర్ రెడ్డి, పాల్గొన్నారు.

జూపల్లిని కలిసిన వీపనగండ్ల గ్రామ యువకులు



నవతెలంగాణ - వీపనగండ్ల

హైదరాబాద్ లో నివాసం ఉంటున్న వీపనగండ్ల గ్రామానికి చెందిన నలుగురు యువకులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు భరత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో ఆదివారం రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును, వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డిని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ యువకులు వారి సమస్యలపై మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు

విహారయాత్రలో విద్యార్థులు. .

నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని వాసవి కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో పీఎం శ్రీ నిధుల కింద పాఠశాల విద్యార్థులకు ఆహ్లాద కరమైన వాతావరణ కల్పించడం కోసం నువ్వు దాట వస్తువులు మందులు చేయడం జరిగినట్లు ప్రధాన ఉపాధ్యాయులు తెలిపారు. పాఠశాల విద్యార్థులు విద్యార్థులు 60 మంది విద్య వైజ్ఞానిక యాత్రలో భాగంగా మహబూబ్నగర్ పట్టణంలోని కలెక్టరేట్,ఎకో పార్కును సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులు సందర్శించే తమ ఆనందాన్ని వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అనురాధ, శ్రీనివాసులు, మంజుల పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని గోదల్ గ్రామంలో అంబేద్కర్ భవన, రామలింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణ పనులకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యకర్తలు ప్రజల సమక్షంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి పనులను వేగవంతంగా చేస్తున్నా ప్రజా ప్రభుత్వం, అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి గ్రామని అభివృద్ధి చేస్తామని తెలిపారు. గడిచి సంవత్సర కాలంలో గోదల్ గ్రామానికి నాలుగు కోట్ల ఇరవై తొమ్మిది లక్షల నిధులను మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జంగయ్య, ఓబీసీ జిల్లా అధ్యక్షులు గిరివర్ధన్ గౌడ్, మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్, సామ మాణిక్ బాబు, వెంకటయ్య, ఎల్లికంటి శ్రీనివాసులు, ఉప సర్పంచ్ సజ్జ, మార్కెట్ కమిటీ డైరెక్టర్‌లు నిరంజన్, సైదులు, బల్మూరు మండల్ కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, ఉపాధ్యక్షులు మాషణ, ఓబీసీ సెల్ అధ్యక్షులు శివ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీపతి రావు, మాజీ పీఏసీఎస్ ఛైర్మన్ చంద్రమోహన్, గ్రామ అధ్యక్షులు నసీర్, అల్వాల్ రెడ్డి, అర్జున్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, ఉపాధ్యక్షులు మహేష్, కుర్మయ్య, తిరుపతి, కోరె రమేష్, వక్ఫ్ బోర్డు మెంబర్ ఖాజా బేగం, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పద్మ, మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకాన్ని పల్లె ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

- ఏపీవో సుదర్శన్ గౌడ్



నవతెలంగాణ-అచ్చంపేట

గ్రామాలలో వలసలు నివారించడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉపాధి హామీ పథకాన్ని పల్లె ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అచ్చంపేట మండలం ఉపాధి హామీ ఏపీఓ సుదర్శన్ గౌడ్ సూచించారు. ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ పథకం ఆవిర్భావ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలదండావేసి నివాళులర్పించి ఏపీవో మాట్లాడారు. ఉపాధి హామీ పథకం ఆవిర్భవించి 20ఏళ్ల అయ్యిందన్నారు. పథకం కింద పల్లెల్లో పలు అభివృద్ధి పనులు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, పండ్లతోటలు, రోడ్లు మొదలైన అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఈసీ భాస్కర్, టెక్నికల్ అసిస్టెంట్లు, బాలస్వామి, విజయ, రూప, ఫీల్డ్ అసిస్టెంట్లు రవి, గణేష్, తిరుపతి రెడ్డి, మొత్య, సీఓ రాధా తదితరులు ఉన్నారు.

దళితుల భూముల జోలికి వస్తే ఖబర్దార్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు
- పాత అలైన్‌మెంట్ ప్రకారమే 167/ కే జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలి



నవతెలంగాణ-తాడూర్

దళితుల భూముల జోలికి వస్తే ఖబర్దార్ అని, పాత అలైన్‌మెంట్ ప్రకారమే 167/ కే జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు డిమాండ్ చేశారు. తాడూరు మండల కేంద్రంలో జాతీయ రహదారి నిర్మాణానికి సంబంధించి ఆదివారం సీపీఐ(ఎం) జిల్లా ప్రతినిధి బృందం మండల కేంద్రంలో జాతీయ రహదారి భూములు కోల్పోతున్న దళితులను పొలాలను పంటలను పరిశీలించారు. దీనిపై దళితులను బీసీలను బడుగు బలహీన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైవే రోడ్డుకు దళితుల భూములను జోలికొస్తే ఖబర్దార్ అన్నారు. దళితులు బడుగు బలహీన వర్గాల భూములను జాతీయ రహదారికి తీసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రభుత్వం డిమాండ్ చేశారు. హైదరాబాద్ నుంచి నంద్యాల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా మండల కేంద్రంలో ఏదైతే పాత అలైన్‌మెంట్ ఉందో దాని గుండా కాకుండా పెద్ద రైతులు భూస్వాముల పొలాల గుండా వెళ్లకుండా దళితుల భూముల్లో నుంచి రహదారి వెళ్లేందుకు సర్వే చేస్తున్న సందర్భంగా తాడూరు గ్రామానికి చెందిన మంచాల శేఖర్ పురుగుమందు తాగి, చింత కురుమూర్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేయటంతోనే అధికారులు, పెత్తందారులు ఎంత ఒత్తిడి చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. తమ భూముల్లో నుంచి జాతీయ రహదారి నిర్మాణం చేపడితే ప్రాణాలు సైతం వదులుకుంటాం. కానీ భూములు వదలమని చెప్పడం సరికాదని పేదల దళితుల భూముల్లో చిన్న, సన్నకారు రైతుల భూముల్లో జాతీయ రహదారి నిర్మాణం చేయడం దుర్మార్గమన్నారు. పాత అలైన్‌మెంట్ ఏదైతే ఉందో దాని ప్రకారం రహదారి నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని ఎడల రైతాంగాన్ని సమీకరించి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సభ్యులు ఆర్.శ్రీనివాసులు, మండల కార్యదర్శి అంతటి కాశన్న, మండల నాయకులు ఏన్నిపోతుల కాశన్న, దాసరి శంకర్, బలరాం, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి బుగ్గ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు



నవతెలంగాణ-తెలకపల్లి

కొలిచిన వారికి కొంగు బంగారంగా నిత్యం భక్తుల కోరికలను తీరుస్తున్న మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో స్వయంభుగా వెలసిన బుగ్గ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 3 నుంచి 12 వరకు నిర్వహిస్తున్నట్లు బుగ్గ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ దర్శి రాజయ్య, ప్రధాన కార్యదర్శి కందూరు లక్ష్మణ స్వామీ, మాజీ సర్పంచ్ అనసూయ సుధాకర్‌లు ఆదివారం తెలిపారు. సోమవారం ఉదయం 10గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, 4న రతోత్సవం, 5న దోపోత్సవం వంటి కార్యక్రమాలతోపాటు పలు రకాల కార్యక్రమాలు, పోటీలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పూర్వవిద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్ల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1988-89లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 36ఏళ్ల తర్వాత నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హిమాలయ ప్రవేట్ ఫంక్షన్ హల్‌లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నట్లు పూర్వ విద్యార్థులైన జొన్నల బగుడా మాజీ సర్పంచ్ డాక్టర్ కురుమూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులైన టి.వెంకట్, విజయరాణి సేత్, ఎం.జంగయ్య, డి.జె.ఈశ్వర్ రావు, డి.సుదర్శన్ రెడ్డిలను శాలువాలు కప్పి సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు విద్యాబుద్ధులు నేర్పి ప్రయోజకులను చేసి సంఘంలో గౌరవంగా బ్రతకడానికి దారి చూపిన గురువులను సన్మానించి వారితో కలిసి యోగక్షేమాలు కనుగొనడం తనకెంతో సంతోషంగా ఉందని, జీవితంలో ఇది మర్చిపోని జ్ఞాపకమన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులైన విజయ, కె.జయమ్మ, ఎస్.ప్రతిభ, కె.సునీత, ఈ.నాగేశ్వరమ్మా, కె.శారదా, పి.ప్రభావతి, కె.శ్రీదేవి, జి.వరలక్ష్మి, కె.సులోచన, డాక్టర్ జె.కురుమూర్తి, కె.మోహన్ రెడ్డి, ఈ.బాబాయ్య, జి.రాఘవ చారి, జి.రామరాజు, టి.ప్రభాకర్, కె.రవీందర్ రెడ్డి, ఎన్.రవీందర్ రెడ్డి, ఎం.సాయి శంకర్, కె.శ్రీనివాసులు, ఎండీ.సలీమ్, పి.సుబ్బారెడ్డి, జి.సుబ్బారెడ్డి, వి.వేణుగోపాల్, జి.నర్సింహా శర్మ, డి.శేఖర్, ఎస్.కుర్మయ్య గౌడ్, పి.కుర్మయ్య గౌడ్, ఎం.శ్రీనివాసులు, పి.రామేశ్వర్ రెడ్డి, బి.నాగేశ్వర్ రెడ్డి, ఎ.శివలింగం, టి.నిరంజన్, జె.శ్రీనివాసులు, కె.ఎల్లాధర్, వి.సురేష్, బి.వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ జాతరకు పోటెత్తిన భక్తులు



నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని నాయనోనిపల్లి గ్రామ శివారులో వెలసిన కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారంగా పిలవబడే నాయనోనిపల్లి మైసమ్మ దేవతను ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో వచ్చి తమ మొక్కులను చెల్లించుకున్నారు. ప్రతి ఆదివారం జరిగే మైసమ్మ జాతరకు మహబూబ్‌నగర్, అచ్చంపేట, వనపర్తి, కల్వకుర్తి, హైదరాబాద్, గద్వాల, జోగులాంబ, జిల్లాల నుంచే కాక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్, ఆత్మకూర్, జిల్లాలో నుంచి కూడా మైసమ్మ జాతరకు వచ్చి మైసమ్మ దేవతకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఆదివారం మైసమ్మ దేవత హుండీ ఆదాయం 99 వేల 221 రూపాయలు, టికెట్ల ఆదాయం 45 వేల 531 రూపాయలు వచ్చినట్లు ఆలయ ట్రస్ట్ చైర్మన్ బుడుగు శ్రీనివాసులు, ఆలయ ఈవో రామ్ శర్మలు తెలిపారు.

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు మూటలు

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్
- సామాన్యులకు మాటల గారడి

నవతెలంగాణ-అచ్చంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధంగా ఉందని, సామాన్యులకు మాటలు గారడిగా ఉందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశనాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఫ్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. సందర్భంగా దేశ్యా నాయక్, మండల కార్యదర్శి ఎస్.మల్లేష్ మాట్లాడారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్మల సీతారామన్ 8వ సారి కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టారన్నారు. ఈ బడ్జెట్ అంతా కూడా ఆదానీ, అంబానీ కార్పొరేట్ కను సన్నలలోనే బడ్జెట్‌లో ప్రవేశ పెట్టడం జరిగిందని ఆరోపించారు. బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి మొండిచేయి చూపించినారన్నారు. 8 మంది ఎంపీలు, ఇద్దరూ కేంద్ర మంత్రులు ఉన్నా బీజేపీ వాళ్లు రాష్ట్రానికి పైసా నిధులు తేలేకపోయారని విమర్శించారు. వ్యవసాయ కూలీలకు, రైతుల కు, కార్మికులకు, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాకు రైల్వే లైన్ కోసం నిధులు శూన్యం అన్నారు. ఈ బడ్జెట్ ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐద్వా మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు ఏ.నిర్మల, సైదమ్మ, పార్వతమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎండి.సయ్యద్, పార్టీ సీనియర్ నాయకులు బి.రాములు, శివకుమార్, చిన్నయ్య, సురేష్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు : కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్, దేశ సంపద సామాన్య ప్రజలకు ఎలాంటి ప్రయోజనం లేదని సంపన్నులకు కార్పొరేట్లకు మాత్రమే రెడ్ కార్పెట్ పరిచి ధారాధత్తం చేయడం కోసం మాత్రమే ఉన్నదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పీ.నరసింహ ఆవేదన వ్యక్తం చేశారు. 50 లక్షల 65 వేల 345 కోట్ల కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రాల అవసరాల రీత్యా ఏ ఒక్క కోసనా కూడా కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ఇది బీహార్, ఢిల్లీ రాష్ట్రాల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని మాత్రమే ఆయా రాష్ట్రాలకు థాయిలాలు ఇచ్చారన్నారు. దేశ అభివృద్ధికి ప్రాధాన్యత రంగాలకు కేటాయింపులు గుండు సున్నా. తెలంగాణలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నారు. ఇద్దరు కేంద్ర మంత్రులుగా ఉన్నారు. అయినప్పటికీ ప్రాధాన్యత రంగాలకు కేంద్రం నుంచి కేటాయింపులు తీసుకురావడంలో విఫలమయ్యారు. ఇది తెలంగాణ యావత్ ప్రజానీకాన్ని అవమానించడమే. గడిచిన 70ఏళ్లుగా భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న దేశంలో చదువుకోవడం తప్ప అభివృద్ధికి కావాల్సిన కేటాయింపులు మాత్రం జరగడం లేదన్నారు. నామమాత్రంగా కేటాయించిన బడ్జెట్ కూడా పూర్తిస్థాయిలో ఖర్చు చేసిన దాఖలాలు లేవు. పేపర్ మీద రాసుకోవడం తప్ప. గ్రామీణ అభివృద్ధికి కేటాయింపులో స్పష్టమైన తేడా కనబడుతుందన్నారు. కేంద్ర బడ్జెట్‌లో సవరణలు చేసి ప్రాధాన్యత రంగాలకు సరైన బడ్జెట్ కేటాయించి అమలు చేయాలని లేనిపక్షంలో ప్రజా కార్మిక, కర్షక ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు పెద్ద ఎత్తున నిర్వహించి కేంద్ర ప్రభుత్వం మెడలు పంచుతామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కల్వకుర్తి : బీజేపీ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన బడ్జెట్ వల్ల పేద, మధ్యతరగతి ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా ఆదివారం పట్టణం





లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు, మధ్యతరగతి ఉద్యోగులు రైతుల వ్యతిరేక ప్రభుత్వమని నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ ఎన్ని లక్షల కోట్లు అయినాప్పటికీ అది అంబానీ, ఆదాని బడా కార్పొరేట్ పెట్టుబడిదారీ వర్గానికి ఉపయోగపడేదేనని తెలిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో గ్రామీణ ప్రాంతంలో నివసిస్తున్న వ్యవసాయ కార్మికులు, అసంఘటిత కార్మికులు, దేశానికి సంపద సృష్టిస్తున్న వ్యవసాయ కూలీలు, కొనుగోలు శక్తి పెరిగే విధంగా వారికి ఉపాధి గ్యారెంటీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా లేదన్నారు. ఉపాధి హామీ పథకానికి గతంలో నిధులు తగ్గించారన్నారు. ప్రస్తుతం బడ్జెట్ పెంచినప్పటికీ ఇప్పుడు కూడా ఉపాధి కోసం పెంచింది లేదన్నారు. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించే విధంగా ప్రైవేటు పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఏపీ.మల్లయ్య, పులిజాల పరుష రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్‌రెడ్డి, కిషోర్, కేవీపీఎస్ నాయకులు కురుమయ్య సీపీఐ(ఎం) నాయకులు లక్పతి, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ఆదానీ, అంబనీలకు అనుకూలం

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్



నవతెలంగాణ-పెంట్లవెల్లి

గత పదేళ్ల కాలం నుంచి కేంద్ర బీజేపీ ప్రభుత్వం అదాని, అంబానీ కార్పొరేట్ల కోసం పని చేస్తుందనడంలో ఏ మాత్రం నిసందేహం లేదు. గ్రామీణ ప్రాంత ప్రజలను మోసం చేస్తూ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టడం సిగ్గుచేటని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కబీర్ అన్నారు. గతంతో పోలిస్తే బడ్జెట్ ఐదు శాతం పెరిగిందని కానీ గత బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి 86వేల కోట్ల రూపాయలు కేటాయించిన కేంద్ర ప్రభుత్వం దీనికి ఐదు శాతం కలిపితే 90వేల కోట్లు కేటాయించాలని, కానీ అలా చేయకుండా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను వలసల పాలు చేయాలని కేంద్ర ప్రభుత్వం దురాలోచనకు పూనుకుందని విమర్శించారు. ఉపాధి హామీ చట్టానికి కనీసం 2.5 లక్షల కోట్లు కేటాయిస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి వలసలు తగ్గుతాయి. ప్రాంతాల్లో ప్రజలను మోసం చేస్తూ ఎలాగా వికాస్ భారతదేశాన్ని తీర్చిదిద్దుతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా కార్పొరేట్ కంపెనీలపై శ్రద్ధ తగ్గించి ఆహార భద్రతకు అధిక నిధులు కేటాయించాలని, భారతదేశంలో 24 కోట్ల రేషన్ కార్డుల్లో 84 కోట్ల మంది ఆహార భద్రత కార్డులపై ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. గతంలో 2.70 లక్షల కోట్లు కేటాయించిన ప్రభుత్వం దానికి క్రమంగా తగ్గిస్తూ పోయిన ఏడాది 2.03 లక్షల కోట్లకు కుదించిందన్నారు. సవరించిన అంచనాల్లో రూపాయిలు 1.97 లక్షల కోట్లకు కుదించారన్నారు. భారతదేశంలో 65శాతం మంది గ్రామీణ ప్రాంతాల్లో జీవిస్తున్నారని, అలాంటి వారి బతుకులతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతుందన్నారు. కేవలం రాజకీయ లాభం కోసం బడ్జెట్‌ను కేటా యించడం అవమానకరమన్నారు. ఎన్డీఏ కూటమిలో భాగమైన బీహార్‌కు నిధులు కేటాయించి తమ దుర్బుద్ధిని మరోసారి తెలియజేసిందన్నారు. ఢిల్లీ ఎలక్షన్ల కారణంగా వారిని మచ్చిక చేసుకోవడానికి నిధులు కేటాయించడం బాధాకరమన్నారు.

వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలి

- వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్



నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

జాబ్ కార్డుతో సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు జల్లాపురం సురేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం కొల్లాపూర్ మండల ముక్కిడి గుండం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం 8మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీ సమావేశం వర్తే గణేష్ అధ్యక్షతన జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులు వర్తే గణేష్, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి క్రాంతి కుమార్, ఉపాధ్యక్షులు పి.శంకర్, సహాయ కార్యదర్శి ఎం.రాముడు, సభ్యులు సేవ్య నాయక్, శ్రీను, శంకర్, గుడిసె కురుమయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులందరికీ జాబ్ కార్డుతో సంబంధం లేకుండా నిజమైన అర్హులను ఎంపిక చేసి ప్రభుత్వం సంవత్సరానికి ఒకేసారి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో నిరసన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం గ్రామసభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేసి ఏడాదికి ఒకేసారి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పైన పేర్కొన్న విషయాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం విధి విధానాలు రూపొందించి పథకాన్ని అమలు చేయాలని కోరారు. అదేవిధంగా రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఇంటి నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వం 5లక్షలు, కేంద్ర ప్రభు త్వం 10లక్షలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షు డు ఎస్.అశోక్, హరియానా బొజ్జ, గంట వెంకటస్వామి, వెంకట రాములు, లొడియా శంకర్, కురుమయ్య, గుడిసె శ్రీను, గుడిసె కురుమయ్య పాల్గొన్నారు.

గొర్రెలను అపహరించిన గుర్తులేని వ్యక్తులు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని యాపట్ల గ్రామ శివారులో శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గొర్రెల మంద నుంచి పది గొర్రెలను అపహరించినట్లు బాధితుడు కృష్ణ తెలిపారు. బాధితుడు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లింగాల మండలం అంబడపల్లి గ్రామానికి చెందిన కృష్ణ తన గొర్రెలను మేత కోసం మారెడమాన్ దీనే, యాపట్ల గ్రామ శివారులో మేతమేసుకుంటూ వచ్చిన గొర్రెలను రామేశ్వరరావు వ్యవసాయ పొలంలో రాత్రి కావడంతో గొర్రెల మందను ఆపానని అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి మందలో నుంచి పది గొర్రెలను అపహరించినట్లు, ఈ విషయాన్ని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని బాధితుడు తెలిపారు.

మైనర్ బాలికపై అత్యాచార యత్నం

- పోక్స్ కేసు నమోదు చేసిన పోలీసులు

నవతెలంగాణ-అచ్చంపేట

మైనర్ బాలికపై అత్యాచార యత్నం చేసిన వ్యక్తిపై అచ్చంపేట కేసు నమోదు చేసినట్టు తెలిసింది. అచ్చంపేట ఎస్ఐ రమేష్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని ఓ తండాకు చెందిన మైనర్ బాలికపై వరసకు బాబాయి అయిన యువకుడు అత్యాచారయత్నానికి ప్రయత్నించాడు. అచ్చంపేట పోలీసులు ఆ యువకుడిపై ఫోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

ఎస్సీ వర్గీకరణలోని మాదిగల జీవితాల్లో వెలుగులు

- రాష్ట్ర దళిత నాయకుడు మంగి విజయ్



నవతెలంగాణ-బిజినేపల్లి

ఎస్సీ వర్గీకరణతోనే న్యాయమైన రిజర్వేషన్ ఫలాలు అందితేనే మాదిగల జీవితాల్లో వెలుగులు వస్తాయని రాష్ట్ర దళిత నాయకుడు మంగి విజయ్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆదివారం ఎస్సీ వర్గీకరణ అమలుకు లక్షల డప్పులు.. వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శన ఫిబ్రవరి 7న నిర్వహించే ఛలో హైదారాబాద్ కరపత్రాని విడుదల చేసి మాట్లా డారు. మన డప్పు, మన పాట ద్వారా ఎన్నో ఉద్యమాలకు ప్రాణం పోసి, నడక నేర్పి ఎన్నో విజయాలు సాధించామన్నారు. అందుకు సజీవ సాక్ష్యం ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో మన డప్పు, మన పాటనే జాతిని చైతన్య పరిచిందన్నారు. ప్రస్తుతం మన జాతి మేలు కోసం అవసరమైన ఎస్సీ వర్గీకరణ అవశకత ప్రభుత్వాలకు తెలియజేయాల్సిన గురుతర బాధ్యత మన సాంస్కృతిక కళాకారులపై ఉందన్నారు. 50 ఏండ్లుగా ఏక పక్షంగా రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్న మాలలు వ్యతిరేకిస్తున్నారని, వారికి మనమంతా సంఘటితమై పోరాటం చేసి మన హక్కులను సాధించు కోవాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు గూట విజయ్, కరిగల దశరథం, మొల్గర మహేందర్, మంగి విల్సన్, విజయ్ కాంత్, మంగి రాజు, శివ, శ్రీహరి, శేఖర్, రాజేష్, తదితరులు ఉన్నారు.

ఊరుకొండ : ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణలో భాగంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అధ్యక్షతన భారీ ఎత్తున నిర్వహిస్తున్న లక్ష డబ్బులు.. వేల గొంతులు కార్యక్రమానికి మాదిగ జాతి మొత్తం పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు దాన రాధాకృష్ణ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని కల్వకుర్తి-జడ్చర్ల ప్రధాన రహదారిపై లక్ష డబ్బులు.. వేల గొంతులు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను మడల ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, మాదిగ జాతి ముద్దుబిడ్డలు, తదితరులు పాల్గొన్నారు.



న్యాయం కావాలంటూ ఓ మహిళ దీక్ష

- ఐదు రోజులుగా కొనసాగుతున్న దీక్ష



నవతెలంగాణ - ఊరుకొండ

తమ స్వార్థం కోసం కొంతమంది తన భర్తను పావుగా వాడుకొని..వ్యవసాయ భూమిని పట్టా చేసుకున్నారని.. తమకు ఎలాంటి డబ్బులు ఇవ్వ కుండా తన భర్తకు మద్యం తాపీ అక్రమంగా పట్టా చేసుకున్నారని జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కవిత తమ గ్రామంలో రచ్చకట్ట వద్ద దీక్ష చేపట్టింది. ఆదివారం ఊరుకొండ మండలం జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కవిత తనకు, తన పిల్లలకు న్యాయం చేయాలంటూ గ్రామంలోని రచ్చకట్ట వద్ద దీక్ష చేపట్టింది. గత ఆరు నెలల క్రితం త్రీవమైన అన్యాయం జరిగిందని.. జగబోయిన్‌పల్లి గ్రామానికి చెందిన ఎలుగొండ కలమ్మ భర్త సుధాకర్ రెడ్డి, తమకు పక్క గ్రామమైన తలకొండపల్లి మండలం మాదాయిపల్లి ఆయిల్ శ్రీనివాస్ గౌడ్ కవిత భర్తకు మాయమాటలు చెప్పి.. ఆయన పేరు మీద ఉన్న ఎకరం భూమిని ఏమాత్రం డబ్బులు ఇవ్వకుండా, మాదాయిపల్లి గ్రామానికి చెందిన పెంటయ్య మాదిగకు పట్టజేయడం జరిగిందని.. ఇట్టి విషయం కృష్ణారెడ్డి భార్య అయిన కవితకు తెలియదని.. ఆమెకు తెలిసిన తర్వాత నా భర్తకు మందుతాపి అక్రమంగా నా భూమిని పట్టా చేసుకుంటారా అని సదరు వ్యక్తులను ప్రశ్నిస్తే వారు మరుసటి రోజు కవితకు చెందిన ఎకరం పత్తి చేను అర్ధరాత్రి ట్రాక్టర్ నాగల్లతో దున్నించారు. ఇదేమి న్యాయమని గ్రామస్తులు కవిత నుంచి రూ.12లక్షలు బలవంతంగా తీసుకొని పెంటయ్య ద్వారా కృష్ణారెడ్డి కూతురు పేరు మీద చేయడం జరిగింది. పై డబ్బులలో న్యాయంగా వారికి ఎంత రావాలో అంత తీసుకొని మిగతా డబ్బులను తిరిగి తనకు ఇవ్వాలని జగబోయిన్‌పల్లి గ్రామ నడిబొడ్డున గత మూడు రోజులుగా ఎలుగొండ కవిత ధర్నా నిర్వహిస్తుంది. ఆమెకు సంఘీభావంగా పలువురు నాయకులు ధర్నా శిబిరాన్ని సందర్శించి.. ఆమెకు అండగా ఉంటామని సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్ డబ్బులు ఇచ్చే వరకు పోరాడుతామని భరోసా ఇచ్చారు. దీక్ష శిబిరాన్ని సందర్శించిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు బీమని వీరస్వామి మాదిగ, కల్వకుర్తి తాలూకా బీసీ సబ్‌ప్లాన్ అధ్యక్షులు మేకల రాజేందర్, తాలూకా జేఏసీ చైర్మన్ కానుగుల జంగయ్య, ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కిరణ్ మాదిగ, బీజేపీ సీనియర్ నాయకులు తాడెం చిన్న, టీవీపీఎస్ మండల కార్యదర్శి రవి, కల్వకుర్తి జేఏసీ చైర్మన్ ఆయిల్ సదానందం గౌడ్, ప్రజానాట్య మండలి కల్వకుర్తి అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ కొమ్మురాజు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాధాకృష్ణ, బీసీ సబ్‌ప్లాన్ రమేష్ చారి, బెల్లం సురేష్, బచ్చలకూర కృష్ణయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు జగన్ ఉన్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట-గద్వాల

సోమవారం | ఫిబ్రవరి 03, 2025 | www.navatelangana.com

జాతీయస్థాయిలో ..
గుర్తింపు పొందేందుకు కృషి చేయాలి

- కలెక్టర్ బీ. ఎం సంతోష్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబర్చి, రాష్ట్రం, దేశస్థాయిలో గుర్తింపు పొందేలా కృషి చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో షేర్ అలీ ప్రీమియర్ లీగ్ సీజన్ -2 క్రికెట్ పోటీలను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా మైదానాల్లో ప్రతిరోజూ శిక్షణ తీసుకోవాలని సూచించారు. గద్వాల జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడా కారులను వెలికితీసేందుకు షేర్ అలీ ప్రీమియర్ లీగ్ పోటీలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని అన్నారు. ఫిబ్రవరి 2 నుంచి 9 వరకు జరిగే ఈ టోర్నమెంట్‌లో మొత్తం ఆరు జట్లు పోటీ పడుతున్నట్లు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు.అనంతరం క్రికెట్ పోటీలను ప్రారంభించేందుకు శాంతి ప్రతీకలైన పావురాలను ఆకాశంలోకి వదిలి, స్వయంగా బ్యాటింగ్ చేసి తొలి బంతి ఆడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మల్లికార్జున్, జిల్లా యువజన , క్రీడల అధికారి జితేందర్, న్యాయవాది భీమ్సేన్ రావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానిక బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రవీణ్ అధ్యక్షతన ఎన్నికల పరిశీలకులుగా రాష్ట్ర ఉపాధ్యక్షులుటి శ్రీశైలం , ఎన్నికల నిర్వహకులుగా రాష్ట్ర కార్యదర్శి జే రామస్వామి పర్యవేక్షణలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జోగులాంబ గద్వాల జిల్లా జనరల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వృత్తి , విద్యా, సామాజిక అంశాలు చర్చకు వచ్చాయి. అనంతరం గద్వాల జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ప్రభాకర శాస్త్రి ఉపాధ్యక్షులుగా, హరిబాబు, స్రవంతి, యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా జీ ఉదయ్ కిరణ్, కార్యదర్శులుగా కావలి మన్యం, సాయిబాబా, ప్రవీణ్ కుమార్, అరుంధతి ,రాష్ట్ర కౌన్సిలర్ గా ప్రభుదాసు ,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా హనుమంతు ,సభ్యులుగా కృష్ణయ్య, బీసన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరంపలు అంశాలపై తీర్మానాలు ప్రకటించింది. పెండింగ్లో ఉన్న నాలుగు డీఏలను తక్షణమే విడుదల చేయాలని, పీ ఆర్ సీ ని వెంటనే ప్రకటించాలని అన్నారు. ఆన్‌లైన్‌లో అన్ని రకాల ఏరియాస్‌ను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులందరికీ రావలసిన బెనిఫిట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్ 20 శాతం పెంచాలని , సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, అంగన్వాడీలో ఒకటి నుంచి మూడు తరగతులు విలీనం చేయడాన్ని నిలిపివేయాలని రంగారెడ్డి జిల్లాలో సుక్కు కూడా పాఠశాలలో రాములు ప్రధానోపాధ్యాయులపై జరిగిన దాడికి సంబంధీకులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ





నవతెలంగాణ - గట్టు / మల్దకల్

ఫిబ్రవరి7న హైదరాబాద్‌లో జరిగే లక్ష డప్పులు.. వేయి గొంతులు సాంస్కృతిక మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆదివారం గట్టు, మల్దకల్ మండల కేంద్రాలలోని అంబేద్కర్ విగ్రహం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ గట్టు మండల అధ్యక్షులు బలగేర ఏసన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు అడ్డాకుల మోషన్న మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని లక్ష డప్పులు.. వేయి గొంతుల కార్యక్ర మం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఈ కార్యక్రమానికి మాదిగ ఉపకులాలు, మాదిగ ఉపకులాల్లో ఎదిగిన ప్రజా ప్రతినిధులు, మాదిగ సోదరులు, సోదరీ మణులు హాజరు కావాలని కోరారు. గట్టు, మల్దకల్ మండలంలోని అన్ని గ్రామాలు ఎస్సీ మాదిగ 58 ఉపకులాల ప్రతి మాదిగ సామజిక వర్గం బిడ్డలు మాదిగల సాంస్కృతిక చిహ్నంగా ఉన్న డప్పును ప్రతి ఒక్కరూ విధిగా తీసుకొని రావాలని సూచించారు. ప్రపంచంలోనే అతిపెద్ద భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన లక్షల డప్పులతో మొట్ట మొదటిసారిగా హైదరాబాద్ నగరంలో మాదిగల ఆవేదనను ప్రపంచానికి చాటాలని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా కో కన్వీనర్ బండారి డేవిడ్ మాదిగ, గట్టు మండల కళాకారుల అధ్యక్షులు నరసింహులు మాదిగ, జీ. గోపాల్, కే.ప్రభు, చిన్నన్న, కాశీమన్న, ఈదన్న, బొడ్డన్న, దశరథ, రాముడు, జీ.శాంతన్న, పీ.లాజర్, జీ.నర్సింహులు, మహిళలు రంగమ్మ, సంతోషమ్మ, సునీత, నర్సమ్మ మణెమ్మ శాంతమ్మ, నాగేంద్రమామ, సుందరమ్మ , ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు మాజీ జెడ్పీటీసీ ఎల్కూర్ భాస్కర్ మాదిగ, మాజీ ఎంపీపీ ఆర్.గోవిందు, మాజీ ఎంపీటీసీ లక్ష్మన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షులు అమరవాయి తిమ్మన్న మాదిగ, యాకోబు, కాంగ్రెస్ నాయకులు తిమ్మరాజు, అమృత్ లక్ష డప్పులు.. వేయి గొంతులు జిల్లా సలహాదారుడు మద్దెల బండ తిమ్మన్న మాదిగ, జాతీయ రియల్ ఎస్టేట్ సంఘం అధ్యక్షుడు గోపాల్ మాదిగ, వెంకటన్న లబ్బరి, నీలిపల్లి ఇస్సాక్, దేవన్న, ఆనంద్, బాబు, ప్రభాకర్, తిమ్మరాజు, సురేష్, నర్సింహులు మేస్త్రీ, కుర్తి రావుల చెరువు అగ్గి జయ్యన్న, వెంకటన్న, కృష్ణ, మద్దెల బండ స్వామి దాస్, లడ్డు, ప్రవీణ్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

పూర్వవిద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ - మరికల్

మండలంలోని కన్మనూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన 1998-99 ఎస్ఎస్‌సీ బ్యాచ్ విద్యార్థులు 25 సంవత్స రాల తర్వాత కన్మనూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహం ప్రతిష్టాపించి, సరస్వతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా తమకు విద్య, బుద్ధి నేర్పిన, గురువులకు రాంప్రకాష్ గుప్తా, వెంకట్ రాములు, అనిమిరెడ్డి, గోపాల్ రావు, ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ఒకరికి ఒకరు, పరిచయాలు చేసుకొని ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోష వ్యక్తం చేశారు. 25 సంవత్సరాలు గడిచిపోయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ కార్యక్రమాలు నిర్వహించారు. ఎగ్లాస్పూర్ బండారి మల్లేష్, ప్రవీణ్, రాజేష్ డిష్ల, పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ జీవితంలో ఎన్నో సంతోషకరమైన సందర్భాలు వస్తాయని, ఇలాంటి దినం మళ్లీ రాదని విద్యార్థులు తెలిపారు. అనంతరం భోజనం చేశారు. పూర్వ విద్యార్థులు రవీందర్, ప్రవీణ్, మల్లేష్, రాజేష్ డిష్ల, రాధిక ,మహేశ్వరి, అనిత, లక్ష్మీ, విజ యలక్ష్మి పాల్గొన్నారు.

సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ



నవతెలంగాణ - ధరూర్

గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని చింతరేవుల గ్రామంలో రూ.10 లక్షల నిధులతో సీ.సీ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదివారం భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరగా సీ.సీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకులో అందుబాటులో తీసుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, ఆలయం కమిటీ మాజీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత జీ. వేణుగోపాల్, నాయకులు డీ.ఆర్ విజయ్, భగీరథ వంశీ, హన్మంత్‌రెడ్డి, ఈశ్వర్ , అంజి, సాగర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల వలయంలో గ్రామాలు

- లోపించిన పారిశుద్ధ్యం
- వీధిలైట్లులేక..అంధకారంలో గ్రామాలు
- రోడ్లపైనే మురుగునీరు
- పట్టించుకోని ప్రత్యేక అధికారులు
- ఆందోళనలో గ్రామాల ప్రజలు





నవతెలంగాణ - గట్టు

గట్టు మండలంలోని అన్నీ గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేశాయి. గ్రామాల్లో తాగునీరు, డ్రైనేజీలు, చెత్తసేకరణ , వీధిలైట్లు తదితర సమ స్యలు తిష్టవేశాయి. సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్‌ల పదవికాలం పూర్తయి సంవత్సరం పూర్తయింది. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి ఒక స్పెషల్ అధికారి గ్రామానికి ఒక స్పెషల్ అధికారి నియమించారు. ప్రత్యేకాధికారులు గ్రామాలకు ఎప్పుడు వస్తారో.. ఎప్పుడు వెళ్తారో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని ప్రజలు విమర్శిస్తున్నారు. మండల స్పెషల్ అధికారి, గ్రామ స్పెషల్ అధికారి గ్రామాల వైపు కన్నెత్తి చూడడంలేదనే విమ ర్శలు లేకపోలేదు.గట్టు మండలానికి స్పెషల్ అధికారులు ముగ్గురు మారిన ప్రయో జనం లేక పోయింది.స్పెషల్ అధికారులు గ్రామాలను సందర్శించ కపోవడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని గ్రామస్తులు వాపో తున్నారు. పలు గ్రామాల్లో వీధిలైట్లు వెలుగక గ్రామాలు చీకటిమయంగా మారు తున్నాయి. దీంతో అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయి. ఒక్కో గ్రామంలో అయితే నెలలు తరబడి చెత్త సేకరణ చేకపోవడంతో ఎక్కడ చెత్త అక్కడే దర్శనమిస్తోంది. దీంతో దోమలు, ఈగలకు నిలయంగా మారడంతో పలు రోగాల బారిన పడే ప్రమాదాలు లేక పోలేదని గ్రామస్తులు వాపోతున్నారు. డ్రైనేజీలు నిండి రోడ్ల మీద పాడుతుంటే కూడా పట్టించుకోలేని పరిస్థితి. గ్రామపంచాయతీల్లో సర్పంచులు ఉన్న సమయంలో ప్రతిరోజు మల్టీపర్పస్ ద్వారా గ్రామంలో చెత్తసేకరణ చేసి గ్రామపంచాయతీ ట్రాక్టర్ ద్వారా డంపింగ్ యార్డ్‌కు తీసుకు వెళ్లేవారు. గ్రామంలో వారానికి ఒకసారి డ్రైనేజీ కాలువలు తీయిం చేవారని, నీటి ట్యాంకులను 15 రోజులకు ఒకసారి శుభ్రం చేసేవారని, జాత రలు, పండుగలు వస్తే వీధిలైట్లు ఏర్పాటు చేయడంతో గ్రామంలో కొంత పరిశుభ్రంగా ఉండేవి. గ్రామాల్లో స్పెషల్ అధికారులను నియమించినప్పటి నుంచి ఇప్పటి వరకు మండల స్పెషల్ అధికారులు కనీసం వారా నికి, 15 రోజులకు , నెలకు ఒకసారి కూడా గ్రామంలో పర్యటిస్తే గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు పరిష్కారం లభించేదని ప్రజలు అంటున్నారు. ఇప్పటికైనా స్పెషల్ అధికారులు, మండల స్పెషల్ అధికారి గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిం చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఎక్కడి సమస్యలు అక్కడే..



స్పెషల్ అధికారుల పాలనలో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్టవేశాయి. తాగు నీటి , రోడ్లు , రోడ్డు పైనే మురుగు నీరు పారుతోంది. గ్రామ లలో అభివృద్ధి కుంటు పడింది. ప్రజాలకు సౌకర్యాలు సక్రమంగా అందడం లేదు. అధికారులు అందుబాటులో ఉండటం లేదు.

- ఏ.నర్మదా, ఐద్వా జిల్లా కార్యదర్శి.

సమస్యలను పరిష్కరించాలి..



గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలి. అధికారుల సమయ పాలన పాటించడంలేదు. కార్మికులకు జీతాలు సక్రమంగా అందడం లేదు. ప్రజలకు సరైన రీతిలో సేవలు అందించడం లేదు. గ్రామాలలో సమస్యలు నెలకొన్న పట్టించుకోనే వారు కరువయ్యారు.

- వీ.వీ నరసింహ, సీఐటీయూ జిల్లా నాయకులు.

వేతనాల కోసం ఎదురుచూపులు..!

- నెలనెల జీతాలందక బతుకు బారం
- అప్పులు చేసి కుటుంబాన్ని పోషించుకుంటున్న వైనం
- ఈ నెల అయినా జీతాలందేనా. ?



నవ తెలంగాణ - ఊట్కూర్

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న ఏపీఓ , కంప్యూటర్ ఆపరేటర్ , ఫీల్ అసిస్టెంట్లకు గత మూడు నెలల నుంచి జీతాలు చెల్లించకపోవటంతో జీతాల కోసం ఎదురుచూసే పరిస్థితి నెలకొంది. జీతాలు సకాలంలో చెల్లించకపోవడంతో అప్పులు చేసే కుటుంబాన్ని పోషించుకునే పరిస్థితి. మండలంలో 23 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉపాధి హామీ పథకం కార్యాలయంలో ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లు, ఏపీఓ , తొమ్మిదిమంది ఫీల్డ్ అసిస్టెంట్లు , 14 మంది సీనియర్ మెట్లు పనిచేస్తున్నారు. ఏపీవో 9 మంది ఫీల్డ్ అసిస్టెంట్లు ఇద్దరు కంప్యూటర్లు ఆపరేటర్లకు గత మూడు నెలల నుంచి వేతనాలు అందడం లేదు. టెక్నికల్ అసిస్టెంట్లకు మాత్రం వేతనాలు అందుతున్నాయి. ఇటీవల పెండింగ్ వేతనాలు త్వరగా విడుదల చేయాలని, లేనిపక్షంలో సమ్మెకు వెళ్లడం జరుగుతుందని జేఏసీ ఆధ్వర్యంలో ఎంపీడీవో ధనుంజయ గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. ఉపాధి హామీ పథకంలో 2016 నుం చి పనిచేసే వారు ఉన్నారు.. పర్మినెంట్ చేయ కపోరా అని చిన్న ఆశతో వారు జీతాలు సరిగా అందక పోయినా బాధను భరిస్తూ కుటుంబాలను నెట్టుకొస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు ఫీల్డ్ అసిస్టెంట్లకు సరిగా వేతనాలు రాకపోవడంతో నిత్యా వసర వస్తువులు, ఇంటి అద్దెలు, పాఠశాల, కళాశా లలో చదువుతున్న పిల్లల ఫీజులు చెల్లించడం ఇబ్బందికరంగా మారిపోయింది. మరోపక్క ఈఎంఐలు సకాలంలో కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొ ంటూ బతుకులు వెల్లదీస్తున్నామని ఉద్యోగులు వాపోతున్నారు. సకాలంలో పనులు చేసిన రోజు ఉదయం 10:30 గంటలకు వచ్చి రాత్రి 6:30 7:00 వరకు పనులు చేసిన సంఘటనలు అనేకంగా ఉన్నాయని పేర్కొం టున్నారు. నెలనెల జీతాలు చెల్లించకపోతే పనులు ఎలా చేయాలో అయోమయ పరిస్థితి నెలకొంది. ప్రతినెల జీతాలు వస్తాయని పర్మినెంట్ అవుతుందని కొండంత ఆశతో ఉద్యో గులు ఎదురు చూస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న సిబ్బంది కులగరణ ఇంద్రమ్మ ఇండ్లు ఇంద్రమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డ్ రైతు భరోసా సర్వేలో పాల్గొనడం జరిగిందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని పేదలకు ప్రభుత్వం రూ. 12000 చొప్పున ఖాతాలో జమ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది ఉపాధి హామీ పథకంలో 100 రోజులకు కనీసం 20, 30 రోజులైనా పని చేసిన వారి వివరాలను సేకరి స్తున్నారు. ఈ తరుణంలో ఉపాధి హామీ పథకం సిబ్బంది సమ్మెకు పోతే లబ్ధిదారులు గుర్తింపు ప్రక్రి యలో ఇబ్బందులు ఉండొచ్చని ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. కంప్యూటర్ ఆపరేటర్లు డాటా ఎంట్రీ చేయడంలో ప్రతిరోజు ఎక్కువ సమయంతో పని చేసినట్లు పేర్కొంటున్నారు. ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లు క్షేత్ర స్థాయిలో కూలీలతో పనులు చేయించడం , కొలతలు , హాజరు నమో దు తదితర పనులు చేస్తున్నారు. వారికి కూడా సకా లంలో వేతనాలు అందటం లేదని వాపోతున్నారు. పైగా పని దినాలను టార్గెట్ పెట్టి మూడు కేటగి రీలుగా విభజించడం జరిగింది. కేటగిరి విధిగా ఏర్పాటు చేయడంతో తమకు పని దినాలను బట్టి జీతాలు వస్తున్నాయని, ఏ క్యాటగిరి వారికి దాదాపు రూ.12, 000వేలు, బీ క్యాటగిరి వారికి రూ.8000 వేలు, అందిస్తున్నట్లు సమాచారం. 2016 నుంచి ఫిల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్నప్పటికీ రూ.12,000 లోపు వేతనాలు రావడం జరుగు తుందని, దీంతో కుటుంబాలను పోషించుకోవడం భారంగా మారుతుందని ఫీల్డ్ అసిస్టెంట్లు వాపోతున్నారు. మండలంలోని 14 గ్రామ పంచాయతీలలో ఫీల్డ్ అసిస్టెంట్లు పోస్టు ఖాళీగా ఉండడంతో అధికారులు సీనియర్ మేట్ల ద్వారా సంవత్సరాల తరబడి పనులు చేస్తున్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లతో సరి సమానంగా సీనియర్ మెట్లు కూలీల ద్వారా చేస్తున్న పనిచేస్తున్న వారికి ఓచర్ లెక్కన డబ్బులు రావడంతో నెలకు దాదాపు రూ.3500 నుంచి రూ 4000లు వస్తుండడంతో ఏమాత్రం సరిపోవటం లేదని సీనియర్ మెట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు కూడా సకాలంలో అందడం లేదని, ఫిల్ అసిస్టెంట్లు లేని గ్రామాలలో సీనియర్ మేట్లను ఫీల్ అసిస్టెంట్లుగా నియమించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న వేతనాలు విడుదల చేసి ప్రతి నెల వేతనాలు చెల్లించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.


ఫైల్ ఫోటో

సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోవద్దు : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

సైబర్ నేరగాళ్ల నుంచి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్లు ప్రజ లను మోసం చేయడం జరుగు తుందని పేర్కొ న్నారు. అధిక లాభాల కోసం ఆశపడి ఆన్‌లైన్‌లో పెట్టుబడి పెట్టకండి ఎవరో చెప్పింది విని లేదా సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోవద్దని, మీరు పెట్టుబడి పెట్టండి, మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అదిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోస పూరితమైందని గ్రహించాలని అన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు మీకు క్యూ ఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే మీకు డబ్బులు వస్తా యని చెప్తే నమ్మరాదని, అది సైబర్ మోసం అని గ్రహించాలని సూచించారు. ఆన్లైన్ లోన్స్ గురించి లోన్స్ యాప్లను మీ ఫోన్ లో డౌన్లోడ్ చేసినప్పుడు మీ ఫోన్లో ఉన్న అన్ని ఫోన్ నెంబర్లు ఫోటోలు, మీ వ్యక్తిగత వివరాలు యాప్ వారు మీ అనుమతి లేకుండా తీసుకుంటారని, తర్వాత మీరు తీసుకున్న లోన్ తిరిగి కట్టిన ఎక్కువ డబ్బులు కట్టమని, ఆ వివరాలతో వేధింపులకు గురి చేస్తారని పేర్కొన్నారు. తస్మాత్ జాగ్రత్త అని ఆన్లైన్ లోన్ ఆప్స్ ద్వారా లోన్స్ తీసుకోరాదని సూచించారు. లోన్ ఆప్స్ వేధింపులకు మీలో మీరే బాధపడవద్దు, క్షణికా వేశాలకు పోవద్దు. మీ కుటుంబ సభ్యులకు, స్నేహితులకు చెప్పండి. ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే1930 కి లేదా డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. కస్టమర్ కేర్ నెంబర్‌ను సంబంధిత వెబ్సైట్ నుంచి మాత్రమే తీసుకోవాలని, సైబర్ నేరగాళ్లుగూగుల్ నందు నకిలీ కస్టమర్ కేర్ నెంబర్ నుంచి సైబర్ మోసాలకు పాల్పడు తున్నారని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని ఎస్పీ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు, మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎవరైనా ఈ తరహా మోసాల బారిన పడితే 1930 కి ఫోన్ చేయాలని సూచించారు.

యాదగిరి ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము



నవతెలంగాణ - నారాయణ పేట

నారాయణపేట జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో సీపీఐ (ఎంఎల్)మాస్‌లైన్ జిల్లా కార్యాలయంలో ఆదివారం యాదగిరి చిత్రపటానికి పూల మాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బీ.రాము మాట్లాడుతూ యాదగిరి స్వస్థలం పాత నల్లగొండ జిల్లా సంస్థ నారాయణపూర్ మండల కేంద్రం. ఉద్యోగం రీత్యా ఆ తరువాత విప్లవోద్యమంకై నిజామాబాద్‌లో స్థిరపడ్డారని, ఆయనది అత్యంత త్యాగపూరిత జీవితమని, 1969 లో సాంఘిక సంక్షేమ శాఖలో ఎల్‌డీసీగా ఉద్యోగం చేస్తూ, డీవీ కృష్ణ , దాసుల స్ఫూర్తితో ఉద్యోగానికి రాజీనామా చేసి పార్టీ బాధ్యతలను స్వీకరంచారు. నాటి నుంచి వెనుతిరిగి చూడకుండా ఎమర్జెన్సీ కాలంలో రహస్య జీవితాన్ని ఎదుర్కొన్నారు. ఆయన జీవితకాలం పార్టీకే ధారపోశారన్నారు. పీడీ త ప్రజల పక్షాన పోరాడిన చరిత్ర అయినదని, ఎన్నో నిర్బంధాలు, రాజ్య హింసను, వామపక్ష టెర్రరిజాన్ని ఎదుర్కొన్నట్లు పేర్కొన్నారు. పార్టీ ఆధ్వర్యంలో జిల్లాలో జరిగిన అనేక భూ పోరాటాలు, ఇండ్ల స్థలాలకు జరిగిన పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు. నిజాంసాగర్ ఆయకట్టు పరిరక్షణ కోసం పోరాడారు.బీడీ కార్మికుల పోరాటాలకు, ఖలీల్ వాడి స్కూల్ గ్రౌండ్ రక్షణకై, చెరకు రైతుల, ఫ్యాక్టరీ కార్మికుల సమస్యల పరిస్కారానికి మార్గదర్శకం చేశారని పేర్కొన్నారు. పార్టీ బాధ్యతలను అమలు కోసం దీక్షతో కృషి చేశారన్నారు. కర్నాటి యాదగిరి 1 ఫిబ్రవరి 2025న నిజామాబాదులో తుదిశ్వాస విడిచా రన్నారు. తన సుదీర్ఘ పోరాటం ఎంతోమంది నాయకులు, కార్యకర్తలకు ఆదర్శం అని, ఆయన ఆశయ సాధన కోసం పోరాడదాం అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్)మాస్ లైన్ డివిజన్ నాయకులు చెన్నారెడ్డి , నారా యణ , ఏ.నరసింహ, బీ.నరసింహ, వెంకట్రాములు, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీ.భాస్కర్ , జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, పీ ఓ డబ్ల్యూ జిల్లా నాయకులు మంజుల , పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ , జిల్లా కోశాధికారి మహేష్, మాజీ జిల్లా సహకార దర్శి బాలరాజ్ , జిల్లా నాయకులు సాగర్ , మహిపాల్ ,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ,శుభకార్యాల్లో..

నవతెలంగాణ - ధరూర్

మండలంలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ, శుభకార్యాల్లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమో హన్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంబడి ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్య కర్తలు, యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గట్టు

మండలంలోని మాచర్ల గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయంలో రాఘవేంద్ర గౌడ్ సహస్రల వివాహ వేడుకలో జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత పాల్గొని నూతన వధూవరులకు అక్షింతలు వేసిశుభా కాంక్షలు తెలిపారు. ఆమె వెంబడి కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్, అరగిద్ద బాలకృష్ణ నాయుడు, భాస్కర్ యాదవ్, అల్వాల రాజశేఖర్, పెదొడ్డి రామకృష్ణ, జమ్మిచేడు ఆనంద్, పటేల్ శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్, దౌదర్‌పల్లి గోపాల్ వర్మ, బిల్డర్ రామకృష్ణ, అయ్యప్ప, హన్మంతు పాల్గొన్నారు.



నవతెలంగాణ - మల్దకల్

మండలంలోని ఉల్లిగపల్లి గ్రామంలో నూతన గృహప్రవేశ వేడుకల్లో, అలాగే గద్వాల మండలం తురుకోనిపల్లి గ్రామంలో జరిగిన తొట్ల మహోత్సవంలో మాజీ జెడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఆయన వెంబడి వెంకటేష్ నాయుడు,తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య, అనిల్, గంగా ధర్, శివ, జగదీష్, శ్రీనివాసులు, సుధాకర్ గౌడ్, వెంకటన్న గౌడ్, కామేష్ తదితరులు పాల్గొన్నారు.



